సూర్య
www.suryaa.com
ఆదివారం
23.3.2025




# ఆనందమే ఆనందం

## చైర్మన్‌తో ముఖాముఖి



నూకారపు సూర్యప్రకాశరావు
చైర్మన్, నేటి దిన పత్రిక సూర్య

**బంగారం ఎప్పుడు కూడా ఒక విశ్వసనీయ పెట్టుబడి సాధనంగా ఉంటుందన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా పండగలు, శుభకార్యాల సమయాల్లో లేదా భవిష్యత్తు అవసరాల కోసం బంగారం కొనుగోలు చేసే వారు ఎక్కువగా ఉంటారు. అయితే, బంగారం ధరలు పెరుగుతుండటంతో చాలా మంది చిన్న మొత్తంతో పెట్టుబడి పెట్టాలని భావిస్తున్నారు. మీరేమంటారు?** **– పల్లా చంద్రశేఖర్, విశాఖపట్నం**

మీరన్నది నిజమే చంద్రశేఖర్గారూ, ఈ మధ్య గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెట్ ఫండ్స్ ప్రాచుర్యం పొందుతున్నాయి. గోల్డ్ ఈటీఎఫ్లు అంటే బంగారాన్ని ఎలక్ట్రానిక్ విధానంలో కొనుగోలు చేసే పద్ధతి. డీమ్యాట్ ఖాతా ద్వారా మీరు యూనిట్ల రూపంలో బంగారాన్ని కొనుగోలు చేయవచ్చు. వాస్తవమైన బంగారం భద్రపరిచే బాధ్యత లేకుండా, మీరు ఎప్పుడైనా స్టాక్ మార్కెట్ రేటును బట్టి కొనుగోలు లేదా అమ్మకం చేయవచ్చు.భౌతిక బంగారం, గోల్డ్ ఈటీఎఫ్ల మధ్య తేడాలు చూద్దాం. ఇక్కడ భద్రత విషయానికి వస్తే బంగారం నేరుగా కొనే విషయానికి వస్తే.. తాళాలపెట్టెలో భద్రపరచాల్సి ఉంటుంది. గోల్డ్ ఈటీఎఫ్.. డీమ్యాట్లో సురక్షితంగా ఉంటుంది. ఇదే లావాదేవీల కోసం భౌతిక బంగారం అయితే జువెల్లరీ షాపులకు వెళ్లాలి. గోల్డ్ ఈటీఎఫ్.. మొబైల్ ద్వారా ట్రాన్సాక్షన్స్ చేయాలి. భౌతిక బంగారం కోసం మేకింగ్ ఛార్జీలు, జీఎస్టీ ఉంటుంది. గోల్డ్ ఈటీఎఫ్లకు అయితే తక్కువ ట్రాన్సాక్షన్ రుసుములు ఉంటాయి. భౌతిక బంగారం.. తిరిగి అమ్మడం కష్టంగా ఉంటుంది. అదే గోల్డ్ ఈటీఎఫ్ అయితే ఎప్పుడైనా వెంటనే విక్రయించొచ్చు. పన్నుల విషయానికి వస్తే భౌతిక బంగారంపై.. 3 శాతం జీఎస్టీ ఉంటుంది. ఈటీఎఫ్ అయితే కేవలం మూలధన లాభాల పన్ను ఉంటుంది.

చిన్న మొత్తంతో పెట్టుబడి కనీసం రూ. 75తో కూడా మదుపు ప్రారంభించవచ్చు. బంగారం ధర పెరిగినప్పుడు ఈటీఎఫ్ విలువ కూడా పెరుగుతుంది. భద్రతా సమస్యలేమీ లేవు. భౌతిక బంగారం భద్రత గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. ద్రవ్యోల్బణాన్ని తట్టుకునే పెట్టుబడి అంటే.. ఇతర పెట్టుబడులతో పోలిస్తే బంగారం విలువ స్థిరంగా ఉంటుంది. దీర్ఘకాలిక పెట్టుబడి అవకాశాలు ఇక్కడ %వాఖ్రా% మాదిరిగా ప్రతి నెలా కొంత మొత్తాన్ని మదుపు చేయవచ్చు.

డీమ్యాట్ ఖాతా ఓపెన్ చేయాలి. స్టాక్ బ్రోకర్ లేదా మొబైల్ యాప్ ద్వారా గోల్డ్ ఈటీఎఫ్ యూనిట్లు కొనుగోలు చేయండి. మీరు ఎప్పుడైనా మార్కెట్ ధర ప్రకారం విక్రయించవచ్చు. పన్నుల పరంగా కూడా గోల్డ్ ఈటీఎఫ్లు లాభదాయకమే. గోల్డ్ మదుపు కోసం ఉత్తమ వ్యూహం ఏంటంటే.. మీ మొత్తం పెట్టుబడిలో 10–15 శాతం బంగారానికి కేటాయించాలి. గోల్డ్ ఈటీఎఫ్ల ద్వారా క్రమానుగతంగా మదుపు చేయడం మంచిది. గోల్డ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ లేదా శ్రీస్ఐప ద్వారా సైతం పెట్టుబడి పెట్టవచ్చు.

**ఇండోనేషియాలో ముగ్గురు భారత పౌరులకు మరణ శిక్షవిధించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన వెనుక జరిగిన వివరాలు కాస్త చెప్తారా** **– కలివరపు వీబద్ర, హైదరాబాద్**


అవును విబద్ధ గారూ ... గతేడాది జులైపలో సింగపూర్ జెండా ఉన్న ఓడలో వీరు అక్రమంగా మాదక ద్రవ్యాలను తరలిస్తున్నట్లు.. ఇండోనేషియా పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో వాళ్లు ఓడను పట్టుకుని సోదాలు చేయగా.. వంద కిలోలకు పైగా డ్రగ్స్ దొరికాయి. దీంతో దాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు.. ముగ్గురు భారతీయులను అరెస్ట్ చేశారు. ప్రస్తుతం వీరు అక్కడి జైల్లోనే ఉండగా.. వీరికి మరణ శిక్ష పడే అవకాశం ఉందంటూ అంతా భావిస్తున్నారు.

డ్రగ్స్ అక్రమ రవాణా కేసులో అరెస్టైన ముగ్గురు భారతీయులకు ఇండోనేషియా కోర్టు మరణశిక్ష విధించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా వర్గాలు కథనాలు ప్రసారం చేస్తున్నాయి. 2024 జులైలో సింగపూర్ జెండా ఉన్న ఓడలో డ్రగ్స్ తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో ఇండోనేషియా పోలీసులు సోదాలు నిర్వహించారు. ఆ తనిఖీల్లో ఏకంగా 106 కిలోల మాదక ద్రవ్యాలు పట్టుబడినట్లు నాడు ఇండోనేషియా పోలీసులు తెలిపారు. వీటిని అక్రమంగా తరలిస్తున్న భారతీయులు రాజు ముత్తుకుమారన్, సెల్వదురై దినకరన్, గోవింద సామి విమలకంధన్ను అరెస్టు చేసి నిర్బంధంలో ఉంచారు. ఈ కేసులో ఓడ కెప్టెన్ విచారణకు హాజరు కావాలని ఆదేశించగా.. అతడు విచారణకు రాలేనట్లు తెలుస్తోంది. దీంతో త్వరలో ముగ్గురు నిందితులతో పాటు.. ఈ కేసులో విచారణకు హాజరుకాని ఓడ కెప్టెన్కు మరణ శిక్ష పడే అవకాశాలు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కేసుపై ఏప్రిల్ 15వ తేదీన తీర్పు వెలువడనున్నట్లు తెలుస్తోంది. నిందితులు ముగ్గురు తమిళనాడుకు చెందిన వారిగా తెలుస్తోంది. అరెస్టైన ముగ్గురు భారతీయల తరఫున భారతీయ న్యాయవాది జాన్ పాల్ కేసును వాదిస్తున్నారు. ఈయన కూడా తమిళనాడుకు చెందిన వ్యక్తే కావడం గమనార్హం.

అయితే ఓడ కెప్టెన్కు తెలియకుండా ఓడలో భారీ మొత్తంలో డ్రగ్స్ను తరలించడం సాధ్యం కాదని, కుట్రలో భాగంగానే ముగ్గురు భారతీయులను ఈ కేసులో ఇరికించారని న్యాయవాది ఇండోనేషియా కోర్టు ముందు వాదనలు వినిపించారు. వీరిని అమాయకులుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అసలైన నేరస్థులు తప్పించుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోర్టును కోరినట్లు మీడియా వర్గాలు తమ కథనాల్లో పేర్కొన్నాయి. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. ఇదే విధంగా గతంలో పలుమార్లు డ్రగ్స్ అక్రమ రవాణా కేసులో ఇండోనేషియా ప్రభుత్వం భారతీయులకు ఉరిశిక్ష వేసిన విషయంలో తెలిసిందే.

## లెజెండ్

# సుదీర్ఘ రాజకీయ అనుభవశాలి కృపలానీ



రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494

ఆచార్య జె. బి. కృపలానీ (1888–1982) సుప్రసిద్ధ భారతీయ రాజకీయ నాయకుడు, గాంధేయవాది, సోషలిస్టు, పర్యావరణవేత్త , స్వాతంత్ర్య సమరయోధుడు, చరిత్రకారుడు, పండితుడు, ఉపాధ్యాయుడు, రచయిత, మహాత్మా గాంధీ తొలి సహచరులు. గాంధీకి అత్యంత సన్నిహితులలో ఒకనిగా పేరు గాంచారు. 1947 భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినపుడు భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షునిగా ఉన్నారు. 1951, 1957, 1963, 1967 లో లోక్ సభ సభ్యులుగా ఎన్నికయ్యారు. కృపలానీ ఆపద్ధర్మ భారత ప్రభుత్వము (1946–1947) లోనూ, భారత రాజ్యాంగ సభలోనూ పనిచేశారు.

ఆచార్య కృపాలనీ నాటి సింధు (నేటి పాకిస్తాన్) ప్రాంతంలోని హైదరాబాదులో 1888లో జన్మించారు. అతని పూర్వీకులు గుజరాతీ , సింధీ సంతతులకు చెందినవారు. కరాచి డి.జె.సైన్సు కళాశాలలో, ఆయన రాజకీయాలలో చురుగ్గా పాల్గొంటున్నందుకు కళాశాల నుంచి బహిష్కరించారు.కృపలానీ పూణేలోని ఫెర్గూసన్ కాలేజీ నుండి చరిత్ర, ఆర్థిక శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ చేసి 1912 లో బోధన ప్రారంభించారు.గాంధీ దక్షిణ ఆఫ్రికా నుండి వచ్చిన తరువాత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు.ఉపాధ్యాయులుగా ఉన్న సమయం లోనే ఆయనకు మొదటి సారి గాంధీని కలిశారు. గాంధీని కలిసిన తరువాత కృపాలని కాంగ్రెస్ పార్టీలో చేరారు. గుజరాత్, మహారాష్ట్ర, బీహార్లలో గాంధీ ఆశ్రమాలలో పని చేశారు.కృపలానీ 1920వ దశకపు తొలి నాళ్ళలో సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నారు. గుజరాత్, మహా రాష్ట్ర లోని గాంధీ ఆశ్రమాలలో సంఘ సంస్కరణ , విద్యా సంబంధ విషయాలపై కృషి చేశారు. ఆ తరువాత ఉత్తర భారత దేశంలోని బీహార్ , సంయుక్త రాష్ట్రాలలో అదే తరహా ఆశ్రమాలు స్థాపించి బోధించడానికి వెళ్ళారు. పౌర నిరసనోద్యమం లోనూ , ఇతర అనేక చిన్న సందర్భాలలోనూ బ్రిటీషు పాలనకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలను నిర్వహించిన, ఉద్రేకపూరిత సాహిత్యాన్ని ప్రచురించిన అనేక సందర్భాలలో కృపలానీ జైలుకు వెళ్ళారు.1922 నుండి 1927 వరకు గాంధీ స్థాపించిన అహ్మదాబాద్లోని గుజరాత్ విద్యాపీఠ్ ప్రిన్సిపాల్గా పని చేశారు. ఆచార్య అనే బిరుదును పొందారు. కృపలానీ అఖిల భారత కాంగ్రెసు కమిటీలో చేరి 1928–29లో దాని ప్రధాన కార్యదర్శి అయ్యాడు. ఒక దశాబ్దము పైగా కాంగ్రెస్ పార్టీ అత్యున్నత స్థాయి కార్య కలాపాలలో చురుగ్గా పాల్గొన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమ నిర్వహణలో ప్రధానపాత్ర పోషించారు. 1934–1935 మధ్య కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా కూడా పని చేశారు. తరువాత 1946 లో పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.సైద్ధాంతికంగా వల్లభ్ భాయి పటేల్తోనూ, జవహర్ లాల్ నెహ్రూ తోనూ విరుద్ధముగా ఉన్నప్పటికీ, కృపలానీ 1947లో భారత స్వాతంత్ర్యానికి అటునిటు క్లిష్టమైన సంవత్సరాలలో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1948 జనవరిలో గాంధీ హత్య తర్వాత, అన్ని ప్రభుత్వ నిర్ణయాలలో పార్టీ యొక్క అభిప్రాయాలను పరిగణన లోకి తీసుకో వాలన్న కృపలానీ కోరికను నెహ్రూ తోసిరాజన్నారు. నెహ్రూ, పటేల్ మద్దతును కూడగట్టుకొని, “పార్టీకి విస్తృతమైన మార్గదర్శకాలు, మూల సూత్రాలను నిర్దేశించే అధికారము కలిగి ఉన్నా, ప్రభుత్వ దైనందిన వ్యవహారాలలో కలుగ జేసుకొనే అధికారాన్ని పార్టీకి ఇవ్వలేమని” కృపలానీకి సమాధాన మిచ్చారు. సదరు పూర్వ ప్రమాణమే ఆ తర్వాత దశాబ్దాలలో ప్రభుత్వము , పాలక పార్టీ యొక్క సంబంధానికి కేంద్ర హేతువు అయ్యింది. గాంధీ ఆశయమైన గ్రామ స్వరాజ్యానికి తిలోదకాలు ఇచ్చారన్న ఆరోపణతో కాంగ్రెస్ పార్టీని విడిచి, కిసా న్ మజ్దూర్ ప్రజాపార్టీ యొక్క సంస్థాపకుల్లో ఒకరైనారు. ఆ పార్టీ ఆ తరువాత సోషలిస్టు పార్టీ ఆఫ్ ఇండియాలో విలీనమై ప్రజా సోషలిస్టు పార్టీగా అవతరించింది.కృపలానీ తన రాజకీయ శేష జీవితమంతా ప్రతిపక్షము.లోనే గడిపారు. 1938 నుండి ఆయన భార్య సుచేతా కృపలానీ, కాంగ్రెసు పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి కేంద్ర మంత్రివర్గములో అనేక మార్లు మంత్రి పదవులతో సహా అనేక ఉన్నత పదవులు పొందారు. ఆమె దేశము లోనే మొట్టమొదటి మహిళా ముఖ్యమంత్రిగా ఉత్తర ప్రదేశ్ లో ప్రమాణ స్వీకారం చేశారు. కృపలానీ 1963 ఆగస్టులో భారత – చైనా యుద్ధం ముగియగానే నెహ్రూ ప్రభుత్వముపై లోక్ సభలో మొట్ట మొదటి అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు.సమాజిక , పర్యావరణ విషయాలపై పనిచేస్తూ కృపలానీ జీవితాంతము నెహ్రూ, ఇందిరల పాలనా, విధానాల విమర్శకునిగా మిగిలి పోయారు.క్రియాశీలక ఎన్నికల రాజకీయాల్లో కొనసాగుతూనే, కృపలానీ క్రమేణ రాజకీయ నాయకుడిగా కంటే కమ్యూనిస్టుల ఆధ్యాత్మిక గురువుగా పరిణతి చెందారు. ముఖ్యంగా వినోబా భావేతో పాటు కృపలానీని అంతరించి పోతున్న గాంధేయవాదుల వర్గానికి నాయకులుగా భావిస్తారు. 1970 లలో వినోభా భావేతో పాటు ఈయన అనేక పరిరక్షణ, సంరక్షణా కార్యకలాపాల్లో క్రియాశీలకంగా పనిచేశా రు. జవహర్లాల్ నెహ్రూ, ఆయన కూతురు ఇందిరా గాంధీ పాలనలను విమర్శించారు. ఆయా పాలనకు గ్రామీణ గణతంత్రాల, గాంధేయ ఆదర్శానికి విరుద్ధంగా ఉందని భావించారు. 1972–73లో, కృపలానీ, జయ ప్రకాశ్ నారాయణ్లు ఇందిరా గాంధీ పాలన నియంతృత్వంగా, ప్రజాస్వామ్య వ్యతిరేకంగా ఉందని భావించి, ప్రధాని ఇందిర పాలనపై నిరసన ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ యంత్రాగాన్ని ఉపయోగించు కుందన్న అభియోగము న్యాయ స్థానములో నిర్ధారణ కావడంతో, రాజకీయ ప్రతిపక్షాలు ఆమెకు వ్యతిరేకంగా మరింత ముందుకు సాగాయి. జయప్రకాష్ నారాయణ్తో పాటు, 1972–73లో ఇందిరా గాంధీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అహింసాత్మక నిరసన, శాసనోల్లంఘనను కోరుతూ కృపాలాని భారతదేశంలో పర్యటించారు. 1975లో అత్యయిక పరిస్థితిని విధించినప్పుడు పెద్ద ఎత్తున నిరసన రేపడానికి కారకులు అయినారనే నెపంతో, జూన్ 26, 1975 రాత్రి అరెస్టు చేయబడిన మొట్ట మొదటి ప్రతిపక్ష నాయకుల్లో 80 యేళ్ళు పైబడిన కృపలానీ ఒకరు. ఎమర్జెన్సీ అంతం కావడం, 1977 ఎన్నికల్లో జనతా పార్టీ గెలుపొంది స్వాతంత్ర్యానంతరం మొట్ట మొదటి సారిగా ఒక కాంగ్రెసేతర ప్రభుత్వం నెలకొల్పటం చూడటానికి కృపలానీ జీవించే ఉన్నారు.లోహియా గాంధేయ తత్వ శాస్త్రాలపై కొన్ని పుస్తకాలు కూడా రాశారుబీ “అహింసా విప్లవం”, “గాంధేయ వే”, “ది ఇండియన్ నేషనల్ కాంగ్రెస్”, “ది ఫేట్ఫుల్ ఇయర్స్”, “ది పాలిటిక్స్ ఆఫ్ చక్ర”, “ది ఫాదర్ ఆఫ్ ది కాంగ్రెస్”, “గాంధేయ విమర్శ” ముఖ్యమైనవి. కృపలానీ 94 యేళ్ళ వయసులో 1982, మార్చి 19న మరణించారు.

## నవ కవిత్వం

### హంస నీతిని పాటిద్దాము



వ్యంగ్యత హాస్యం కాదు
వాదనతో నిర్ణయం రాదు
అసూయ ఎన్నటికీ ఎదగనీయదు
పోలిక కుదురుగా ఉండనీయదు!

చతురత చక్కిలిగింత పెడుతుంది
చర్చ స్వాగతించదగినది
అభినందన ఆనందాన్నిస్తుంది
స్ఫూర్తి వృద్ధికి మార్గదర్శి
అవుతుంది!

అనుకూలతలు ఆచరించి
అనవసరమైనవి త్యజించాలి
పరిమితమైన జీవితాలలో
పనికిరానివాటికి అనుమతి
అవసరమా?

హంస నీతిని పాటిద్దాం!
తోటివారిని ప్రేమిద్ధాము!!

**జగ్గయ్య.జి**
**9849525802**

## లేఖలు




**ముఖచిత్ర కథనం**

**ఈ వారం అమెరికాలో ఆంక్షలపై నిశితమైన చర్చ జరిగేలా రచయిత రాసిన వ్యాసం అర్ధవంతంగా ఉంది. సందర్భాను సారం ఈ రచన ప్రచురణ బాగుంది.** అన్ని పత్రికలకు విభిన్నంగా భిన్న అంశాలను ముఖపత్ర కథనాలుగా ప్రచురి స్తున్న మీకు, సంపాద క వర్గానికి, యాజమాన్యానికి ధన్యవాదాలు. ఈ తరహా మరిన్ని కథనాలు ప్రచురించాలని కోరుతున్నాము. సందర్భాను సారంగా మన పత్రికలో ప్రత్యేక వ్యాసా లు రాయించి ప్రచురిస్తున్న మీకు, సంపాదక వర్గానికి కృతజ్ఞతలు. తెలుగు భాషపైనా ఓ ప్రత్యేక కాలమ్ నిర్వహిస్తే బాగుంటుంది. భాషను మర చిపోయి బావ దారిద్రంలో ఉన్న వారికి ఉపయోగ పడుతుందని నా మనవి.

**– వారాంతపు రజనీ, వరంగల్**
**–బి మధుశేఖర్, హైదరాబాద్**

**సినిమా రివ్యూలు బాగున్నాయ్**

వారం వారం విడుదలవుతున్న చిత్రాలలో మంచి చెడ్డలను, నటీ నటులు, సాంకేతిక నిపుణుల పనితీరును అర్ధవంతంగా వివరి స్తున్న విశ్లేషకులకు ధన్యావాదా లు. ప్రధానంగా థియేటర్లలోకి రాకుండా ఓటిటికే పరిమితమవు తున్న సినిమా లపైనా విశ్లేషణలే చేస్తుండటం హర్షించదగ్గది.

**– ముక్కామలపద్మావతి,**
**హైదరాబాద్**

**కథలు బాగున్నాయి**

వారం వారం ప్రచురిస్తున్న కథలు బాగున్నాయి కొత్త రచయితలకు మీరందిస్తున్న ప్రోత్సాహం బాగుం ది. . రచిత కథనాన్ని బాగా నడిపిస్తున్నారు. మంచి రచ నలు అందిస్తున్న మీకు ధన్యవా దాలు

**–శ్రీవల్లి తన్మయ్, హైదరాబాద్,**

## మిథ్యా ప్రపంచం



ఆకాశపు చూరు కింద
తెగిపడిన రెండు తోకచుక్కలా
రెండు అలిసిన దేహాలా ? కాదు
ఆకలితో అలమటించే అస్థిపంజరాలు
అరమరికలు లేని ఆప్యాయతలు
గారపళ్ల చిలుకుతున్న చిరునవ్వులు
అప్పుడప్పుడు మెరిసే
మినుగురుల్లా ఉన్నాయి


ఆ కారు చీకట్లలో
కమ్మని కారపు మెతుకుల్ని
ఆవురుమంటూ కళ్లకద్దుకొని
తింటున్నాయి
చలిపులిని తరమడానికి
తీగమల్లే చెట్టును పెనవేసుకున్నట్టు
అల్లుకొని ఆదమరిచి నిద్రపోతున్నాయి
చీమలు దోమలు
దండు కట్టి దాడి చేసిన


ఆ దరిద్ర నారాయణుల
నిద్రను భంగపరచలేక
భంగపడి బతుకుజీవుడాని
పారిపోతున్నాయి
లైట్ మ్యూజిక్ పాటలు లేవు
మూన్ లైట్ డిన్నర్లు లేవు
డబల్ మ్యాట్రెస్ పరుపులు లేవు
చివరికి మస్కిటో
కాయిల్స్ కూడా లేవు

నడినిశిలో శశి ముక్కున వేలేసుకుని
ఔరా ! తృప్తికి మించిన
సుఖమెక్కడిదని
సిగ్గుతో నల్ల మబ్బు
చాటుకు నక్కింది.

**డా.ఎడ్ల కల్లేశ్**
**9866765126**

ఫన్ చ్







నారు

సూర్య బుడత

బాలల కథ

# చిన్న బ్రెజిల్ కథ!



బిచార్పూర్ అనే చిన్న గ్రామం. ఇది మధ్య భారతదేశం నడిబొడ్డున ఉంది. ఈ గ్రామానికి "మిని బ్రెజిల్" అని పేరు. ఎందుకంటే ఇక్కడి పిల్లలందరూ ఫుట్బాల్ అంటే ప్రాణం. నడవగలిగిన పిల్లవాడు కూడా డ్రిబ్లింగ్ చేయగలడు అని ఇక్కడి నమ్మకం.

ఒకప్పుడు ఈ గ్రామం మత్తు పదార్థాలకు, మద్యానికి ప్రసిద్ధి చెందింది. కానీ, ఫుట్బాల్ రాకతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. పిల్లలు బడి మానేయడం తగ్గింది, బడికి వెళ్లే పిల్లల సంఖ్య పెరిగింది, అమ్మాయిలు కూడా అబ్బాయిలతో సమానంగా ఫుట్బాల్ ఆడుతున్నారు. తల్లిదండ్రులు కూడా వారిని ప్రోత్సహిస్తున్నారు. కొత్త పాఠశాలలు, ఆసుపత్రులు కూడా వచ్చాయి. గ్రామంలోని పిల్లలు జాతీయ స్థాయి పోటీల్లో కూడా పాల్గొంటున్నారు.

సురేష్ కుండే అనే ఫుట్బాల్ కోచ్ ఈ మార్పుకు నాంది పలికారు. ఆయన పిల్లలను ఫుట్బాల్ వైపు మళ్లించారు. రాత్రింబవళ్ళు ఫుట్బాల్ మ్యాచ్లు చూపిస్తూ వారిలో స్ఫూర్తి నింపారు. రాఘవేంద్ర సింగ్ అనే కలెక్టర్ ఈ గ్రామాన్ని "మిని బ్రెజిల్"గా గుర్తించారు. రాజీవ్ శర్మ అనే కమిషనర్ "ఫుట్బాల్ క్రాంతి" అనే కార్యక్రమాన్ని ప్రారంభించి వేలాది మంది పిల్లలకు శిక్షణ ఇచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ఈ గ్రామాన్ని తన "మన్ కీ బాత్" కార్యక్రమంలో ప్రశంసించారు.


దుర్గేష్ సింగ్, రోష్ని సింగ్ వంటి పిల్లలు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్నారు. పిల్లలు చదువుతో పాటు ఫుట్బాల్లో కూడా రాణిస్తున్నారు. పాఠశాలల్లో పిల్లల హాజరు పెరిగింది. గ్రామంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడ్డాయి. క్రీడా సముదాయం, కొత్త పాఠశాలలు, ఆసుపత్రులు వచ్చాయి.


ఈ గ్రామంలోని పిల్లలందరూ ఫుట్బాల్ ఆడాలని కోరుకుంటారు. కానీ, సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారు. సరైన మైదానం, శిక్షణ సౌకర్యాలు ఉంటే ఈ గ్రామం మరింత అభివృద్ధి చెందుతుంది. ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి సారించాలని పిల్లలు కోరుతున్నారు.


బిచార్పూర్ పిల్లలు ఫుట్బాల్ను ప్రేమిస్తున్నారు. వారు కష్టపడి ఆడుతున్నారు, కలలు కంటున్నారు. సరైన ప్రోత్సాహం, సౌకర్యాలు ఉంటే వారు మరింత గొప్ప విజయాలు సాధిస్తారు.


నీతి: క్రీడలు పిల్లల జీవితాలను మార్చగలవు. క్రీడలు పిల్లలను క్రమశిక్షణతో, ఆరోగ్యంగా ఉంచుతాయి. క్రీడలు పిల్లలలో ఐక్యతను, స్ఫూర్తిని నింపుతాయి.

**మండా వెంకట అప్పారావు**
**(9347589272)**





# లిస్టరీన్ మౌత్ వాష్ ఉపయోగం

ఈ ప్రపంచ ఓరల్ హెల్త్ డే రోజున లిస్టరీన్ మౌత్ వాష్ ఉపయోగం యొక్క ప్రాముఖ్యత ని హైలెట్ చేస్తుందిచిమీ రోజువారీ పనులను పూర్తి చెయ్యండి

- రోజూ మౌత్ వాష్ ని ఉపయోగించడం ద్వారా ఆరోగ్యకరమైన ఓరల్ కేర్ ని ఎలా హైలెట్ చెయ్యవచ్చు అని ఈ కార్యక్రమం తెలియజేస్తుంది.
- వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రకారం భారత దేశంలో ఉన్న సుమారు 95% మందికి కేవిటీలు ఉన్నాయి లి
- కావిటీలు, గమ్ సమస్యలు మరియు వాసన తో కూడిన శ్వాస అనేవి భారత దేశం లో ఉన్న వారికి ముఖ్యంగా ఎక్కువగా ఉన్న ఆరోగ్య సమస్యలు

జాతీయ, 20 మర్చ్ : ప్రపంచ ఓరల్ హెల్త్ డే సందర్భంగా లిస్టరీన్, ౨1 ప్రపంచంలో మొదటి మౌత్ వాష్ బ్రాండ్ ని మొదలుపెట్టింది%ళ1ర%మరియు ఆఆ అగ్ర మౌత్ వాష్ పరిశ్రమ ఈరోజు'లిస్టిరిన్ లాబ్స్"ని మొదలుపెట్టింది. అది ఒక చక్కని కార్యక్రమం. అది రోజూ మౌత్ వాష్ ని ఉపయోగించడం ద్వారా చక్కని ఓరల్ కేర్ యొక్క ప్రాముఖ్యత ని హైలెట్ చేసింది మరియు అది లిస్టరిన్ యొక్క పారంపర్యాన్ని మౌత్ వాష్ రీసర్చ్ మరియు పురోగతి విభాగం లో గత 145 సంవత్సరాలుగా కొనసాగిస్తూనే ఉంది.

లిస్టరిన్ ల్యాబ్స్ ఈవెంట్‌లో నోటి సంరక్షణకు సంబంధించిన అనేక ఇంటరాక్టివ్ డెమోలు మరియు సైంటిఫిక్ ఇమ్మర్షన్లు ఉన్నాయి, ఇందులో 'బ్రష్ చేసిన తర్వాత కూడా మీ నోటిలో ఏమి మిగిలి ఉంటుంది, 'మౌత్‌వాష్ కస్టమైజేషన్' స్టేషన్ అలాగే 99.9% జెర్మ్‌లను తొలగించడంలో సహాయపడే బ్రాండ్ యొక్క అధునాతన ఉత్పత్తుల ఆవిష్కరణలను ప్రదర్శించింది%ళ2ర%.

ఎనామెల్‌నుబలోపేతంచేయడంమరియుఫలకాన్నితగ్గించడంద్వారాకావిటీస్నుండిరక్షించడంలోసహాయపడుతుంది, తద్వారాసైన్స్-ఆధారిత సామర్థ్యాన్నిఅందిస్తుంది. ఈప్రయోగాత్మకకార్యక్రమంలో ప్రముఖఆరోగ్యప్రభావశీలురుపాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో గౌరవనీయులైన ఐ డి ఏ అధికారిక ఆఫీసర్ డాక్టర్ అశోక్ ధోబ్లే, గౌరవనీయులైన ఐ డి ఏ అధికారిక ఆఫీసర్ డాక్టర్ దీపక్ ముచ్చాల గౌరవనీయులైన ఐ డి ఏ జాయింట్ సెక్రటరీ డాక్టర్ సంజయ్ జోషి మరియు కెన్వ్యు ఆర్-డి బృందంతో సహా ఇండియన్ డెంటల్ అసోసియేషన్ సభ్యులతో చర్చనీయాంశమైంది.

భారత దేశంలో ఓరల్ కేర్ అనేది ఎందుకు చాలా ప్రమాదకరమైన ఆరోగ్య సమస్య ఇండియా లో మరియు ప్రపంచంలో ఉండే పేదవారి ఓరల్ హెల్త్ అనేది ఇబ్బందిగా మారింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ఇండియా లో ఉన్న సుమారు 95% మందికి కేవిటీలు ఉన్నాయి. ఉన్న 10 మంది లో 6 మందికి కేవిటీలు ఉన్నాయిఎ మరియు వారు గత సంవత్సరం డెంటిస్ట్ దెగ్గరకి వెళ్ళలేదు. అలగే 10 మంది లో 8 మంది పిల్లలు%ళ4ర%ఓరల్ ఆరోగ్య సమస్య తో భాదపడుతున్నారు . వారిలో చాలా మంది పిల్లలు రోజుకి రెండు సార్లు పళ్ళు తోముకోవడం లేదు మరియు 10 మంది లో 7 గురు గత సంవత్సరం డెంటిస్ట్ దెగ్గరకి వెళ్లలేదు. వారిలో 60 % మంది తల్లి తండ్రులకు పిల్లల ఓరల్ హెల్త్ ఇబ్బందుల గురించి తెలియదు.

ఇండియన్ డెంటల్ అసోషియేషన్ మౌత్ వాష్ యొక్క ప్రాముఖ్యత ని గుర్తించింది మరియు అది మన ఓరల్ కేర్ ప్రోటోకాల్ కి చాలా ముఖ్యమైనది అని గుర్తించింది. భారత దేశంలో ఓరల్ కేర్ అనేది పట్టించుకోరు అందువల్ల చాలా మంది చిన్నపిల్లలు మరియు పెద్దవాళ్ళు చాలా రకాల ఓరల్ కేర్ ఇబ్బందుల తో పాటు క్రమంగా డెంటల్ సందర్శనలకు కూడా వెళ్ళడం లేదు. డెంటల్ చెక్ అప్ లకు వెళ్ళడం గురించి అవగాహన ని తెలియజేయడం అనేది చాలా ముఖ్యమైనది" అని ఇండియన్ డెంటల్ అసోషియేషన్ యొక్క అధికారిక ఆఫీసర్ మరియు గౌరవనీయులైన సెక్రెటరీ జెనరల్ డాక్టర్ అశోక్ ధోబ్లే అన్నారు.

"ఓరల్ కేర్ గురించి చాలా మూడ నమ్మకాలు ఉన్నాయి. చాలా మంది రోజూ బ్రష్ చెయ్యడం వల్ల ఆరోగ్యవంతమైన నోటిని నిర్వహించవచ్చు అని నమ్ముతున్నారు. కానీ ఈ చర్యల వల్ల మీరు మీ నోటి ని మాత్రమే శుభ్రం చేసుకోగలరు కానీ మీ నోటిలో కొన్ని భాగాలు శుభ్రం అవ్వకుండా ఉండిపోతాయి.అలాగే మౌత్ వాష్ తాజా శ్వాస ని మాత్రమే ఇస్తుంది అని అనుకుంటారు కానీ దాన్ని మనం రోజువారీ జీవితంలో బ్రషింగ్ తో పాటు చేర్చుకుంటే అది మీ ఓరల్ హెల్త్ ని మెరుగుపరుచుకోవడానికి సహాయం చేస్తుంది. లిస్టరీన్, నాలుగు ముఖ్యమైన ఆయిల్స్ అయిన యూకలిప్టస్, మెంథాల్, మిథైల్ సాలిసిలైట్ మరియు తైమాల్ ని కలిగి ఉంటుంది మరియు అది ప్లేగ్ ని 22.2 శాతం తగ్గిస్తుంది మరియు అది 28.2 శాతం గమ్ సమస్యలను కేవలం ఆరు నెలల లో తగ్గిస్తుంది. %ళ5ర% ఓరల్ కేర్ లో మౌత్ వాష్ యొక్క పాత్ర ని భౌతిక శిక్షణ ద్వారా హైలెట్ చేస్తూ కెన్వ్యు ఇండియా యొక్క ఆర్ డి డైరెక్టర్ నాగరాజన్ రామసుబ్రమణ్యం అన్నారు.



. "ఇండియా లో ఉన్న వినియోగదారులు ఎక్కువగా కేవిటీలు, గమ్ సమస్యలు మరియు వాసన తో కూడుకున్న శ్వాస తో వారి జీవితాన్ని గడుపుతున్నారు. భారతదేశంలో, మొత్తం ఆరోగ్య పాలనలో భాగంగా నోటి సంరక్షణ తరచుగా విస్మరించబడుతుంది, ఇది నివారణ కంటే ఎక్కువగా విస్తరించి ఉంది. లిస్టరిన్‌లో, ఎనామెల్ మరియు చిగుళ్ల సమస్యలను బలోపేతం చేయడం ద్వారా కావిటీస్ నుండి రక్షించడంలో మరియు ఆరోగ్యకరమైన నోటిని ప్రోత్సహించడంలో సహాయపడటానికి లిస్టరిన్‌తో రొటీన్‌ను పూర్తి చేయడం ద్వారా సమగ్ర నోటి సంరక్షణ పాలన యొక్క ప్రాముఖ్యతపై వినియోగదారులకు అవగాహన కల్పించడం మా లక్ష్యం.." ఓరల్ కేర్ యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ కెన్వ్యు యొక్క చర్మ ఆరోగ్యం మరియు ఓరల్ మరియు మార్కెటింగ్ డైరెక్టర్ మరియు బిజినెస్ యూనిట్ నాయకుడు కావాల్సిన హీల్ ని అందించిన మనోజ్ గాడ్గిల్ అన్నారు.

# ప్రతి ఇంట్లో.. తప్పకుండా ఉండాల్సిన మొక్కలు !




కొన్ని రకాల చెట్లు, మొక్కలు చాలా అద్భుతమైన లక్షణాలను కలిగి ఉంటాయి. ఈ మొక్కలను ఇంట్లో ఉంచుకోవడం వల్ల అనేక రకాల సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. ఈ మొక్కలు ఇంట్లోని గాలిని శుభ్రం చేయడమే కాకుండా సంపద, శ్రేయస్సు, గౌరవాన్ని పెంచుతాయి. అందుకే ఈ చెట్లు, మొక్కలు కూడా ప్రతి ఇంట్లో తప్పకుండా నాటాలి. ఈ మొక్కలు ఉన్న ఇళ్లలో శ్రేయస్సు ఉంటుంది. అంతే కాకుండా శుభం కలుగుతుందని నమ్ముతారు. ఈ మొక్కలు సంపద, ఆనందం, శ్రేయస్సును ఆకర్షిస్తాయని వాస్తు శాస్త్రంలో కూడా చెప్పబడింది. మరి ఎలాంటి మొక్కలు ఇంట్లో తప్పకుండా పెంచాలనే విషయాలను గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**జాడే మొక్క:**

చిన్న గుండ్రని ఆకులు కలిగిన ఈ అందమైన జాడే మొక్క ప్రతి ఇంట్లోనూ ఉండాలి. జాడే మొక్క ఇంటికి అదృష్టం , శ్రేయస్సును తెస్తుందని నమ్ముతారు. ఇది ఆఫీసు డెస్క్ లేదా ఇంటికి అనువైన మొక్క ఇది అభివృద్ధికి ప్రతీక అని కూడా చెబుతారు. విజయం, సంపదను ఆకర్షించడంలో జాడే మొక్క చాలా ప్రభావ వంతమైనదిగా పరిగణించబడుతుంది.

**పీస్ లిల్లీ:**

పీస్ లిల్లీ అనేది ఎక్కువ కేర్ తీసుకోకపోయినా కూడా పెరిగే మొక్క. దీనిని మీరు ఇంటి లోపల లేదా ఆరుబయట కూడా పెంచుకోవచ్చు. ఇది ఇంట్లో లేదా ఆఫీసులో అదృష్టం, శాంతిని తెచ్చే మొక్కగా చెబుతారు. దీన్ని ఇంటి లోపల పెంచడం కూడా చాలా సులభం. ఇది గాలిని శుద్ధి చేసే మొక్క. అంతే కాకుండా ఇది గదిని తాజాగా ఉంచుతుంది. అంతే కాకుండా ఈ మొక్క శాంతి, సామరస్యం, ఆధ్యాత్మిక వృద్ధిని సూచిస్తుంది. శాంతిని పెంపొందించడానికి , స్థలం నుండి ప్రతికూల శక్తిని తరిమికొట్టడానికి మీరు ఇంటి ప్రధాన ద్వారం దగ్గర లేదా పడకగదిలో పీస్ లిల్లీ మొక్కను పెట్టుకోవచ్చు.

**వెదురు మొక్క:**

వెదురు మొక్క అత్యంత ప్రజాదరణ పొందిన ఇండోర్ ప్లాంట్లలో ఒకటి. దీనిని పెంచడం చాలా సులభం. ఇది ఇంటి అలంకరణకు కూడా సరైన మొక్క. ఫెంగ్ షుయ్ ప్రకారం, వెదురు మొక్క మీ ఇంటికి అదృష్టం , శ్రేయస్సును తెస్తుంది. ఈ లక్కీ వెదురు మొక్కకు నీళ్లు కూడా తక్కువగానే అవసరం అవుతాయి. మొక్కల పెరుగుదల బాగా ఉండాలంటే ప్రతి 3-4 రోజులకు ఒకసారి నీటిని మార్చాలి. ఇది ఆఫీసు డెస్క్, లివింగ్ రూమ్, బెడ్ రూమ్ అలంకరించడానికి చాలా మంచిది.

**తులసి మొక్క:**

హిందూ మతంలో తులసి మొక్క చాలా పవిత్ర మైనదిగా పరిగణించబడుతుంది. ఈ మొక్కను ఇంటి ఉత్తరం, ఈశాన్య లేదా తూర్పు దిశలో నాటి ప్రతిరోజూ పూజించడం మంచిది. మత విశ్వాసాల ప్రకారం, ఇంట్లో తులసి మొక్క ఉండటం వల్ల జీవితంలో ఆనందం, శాంతి పెరుగుతాయి. అంతే కాకుండా అనేక రకాల సమస్యలను దూరంగా ఉంటాము. తులసిని విష్ణువు, లక్ష్మీ దేవికి సంబంధించినదిగా భావిస్తారు. ఇంట్లో తులసి ఉండటం వల్ల అదృష్టం పెరుగుతుంది. అందుకే దీనిని శ్రీ తులసి అని పిలుస్తారు.

**మనీ ప్లాంట్ :**

ఇంట్లో మనీ ప్లాంట్ ఉండటం మంచిదని భావిస్తారు. దాని పేరుకు తగ్గట్టుగానే ప్లాంట్ డబ్బు సంబంధిత సమస్యలను తొలగిస్తుంది. ఈ మొక్క పెరిగే కొద్దీ, సంపద , గౌరవం కూడా పెరగడం ప్రారంభమవుతుంది. జ్యోతిష్యశాస్త్రంలో ఈ మొక్క భౌతిక సుఖాలకు అధిపతి అయిన శుక్ర గ్రహానికి సంబంధించింది.మనీ ప్లాంట్ ఇంట్లో అదృష్టాన్ని పెంచుతుంది. అంతే కాకుండా జీవితంలోకి కొత్త శక్తిని తెస్తుంది.

**తమలపాకు మొక్క:**

తమలపాకు మొక్కలు ఆరోగ్యం, శాంతి , శ్రేయస్సుకు దారితీస్తాయి. ఇంటికి అదృష్టాన్నిచ్చే ఈ మొక్కలు ప్రతికూల శక్తులను తొలగించి సానుకూలతను ఆకర్షిస్తాయి. ఈ మొక్కను ఇంట్లో ఎక్కడైనా పెంచుకోవచ్చు. ఈ మొక్కలు గాలి నుండి సాధారణ కాలుష్య కారకాలను తొలగించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. అంతే కాకుండా ఇంట్లో తేమను కూడా మెరుగుపరుస్తాయి.

# వాతావరణ హెచ్చరికలో దేశాల మధ్య అంతరాలను మూసేద్దాం

మన దేశంలో చూస్తే గోవా, మహారాష్ట్రలో ఫిబ్రవరిలో మొట్టమొదటి వడగాలులను నమోదు చేశాయి, భారత వాతావరణ శాఖ ప్రకారం శీతాకాలంలో (జనవరి–ఫిబ్రవరి) మొదటిసారి వడగాలులు సంభవించా యి. మార్చి 15, 2025న ఒడిశాలోని బౌధ్ భారతదేశంలో అత్యధిక ఉష్ణోగ్రతను నమోదు చేసింది. తీవ్రమైన వేడి కొనసాగింది, మార్చి 16న బౌధ్ 43.6 డిగ్రీల సెల్సియస్, ఝార్సుగూడ 42 డిగ్రీలు, బోలంగీర్ 41.7 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. ఇక 2025 సంవత్సరంలో ప్రపంచ వ్యాప్తంగా భూమిపై మంచు తుఫానులు , చల్లని గాలులు , కరువులు , వేడి తరంగాలు , అడవి మంటలు , వరదలు , సుడిగాలులు, ఉష్ణమండల తుఫానులు వంటి అనేక వాతావరణ సంఘటనలు గణనీయమైన ప్రభావాన్ని చూపాయి. వాతావరణం అనేది ప్రపంచవ్యాప్తంగా ప్రజల జీవితాలు, ఆర్థిక వ్యవస్థలు, పర్యావరణ వ్యవస్థలను నేరుగా ప్రభావితం చేస్తుంది.మన వాతావరణంలో మార్పులు మరింత తీవ్రమైన వాతావరణ సంఘటనలకు దారితీస్తున్నాయి. వేగంగా తీవ్రతరం అవుతున్న ఉష్ణమండల తుఫానులు, వినాశకరమైన వర్షపాతం, తుఫానులు, వరదలు, ప్రాణాంతక కరువులు, అడవి మంటలు అధికమవుతున్నాయి. సముద్ర మట్టాలు పెరుగుతున్నాయి. జనసాంద్రత కలిగిన తీర ప్రాంతాలు తీరప్రాంత ఉప్పెన, సముద్ర అలల ప్రభావాలకు గురవుతున్నాయి.

**ముఖ్య పాత్ర పోషిస్తున్న డబ్ల్యుఎంఒ:**

ప్రపంచ వాతావరణ దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 23న నిర్వహించబడుతుంది. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులకు సంబంధించి వాతావరణంపై అధ్యయనం చేసేందుకు 1950 మార్చి 23న, 180 దేశాల సభ్యత్వంతో ప్రపంచ వాతావరణ సంస్థ ప్రారంభించబడింది. 75 సంవత్సరాలకు పైగా డబ్ల్యుఎంఒ వాతావరణ వ్యవస్థ శాస్త్రంలో ప్రపంచంలో ముఖ్య పాత్రను పోషిస్తుంది. ఆ సంస్థ ఏర్పడిన రోజును ప్రపంచ వాతావరణ దినోత్సవంగా నిర్ణయించ బడింది. ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ దినోత్సవం జరుపబడుతుంది. ప్రకృతి సహజ ఆవసాలపై వాతా వరణ మార్పులు చూపే ప్రభావం గురించి ప్రజలకు అవగాహన కలిగించడంకోసం ఈ దినోత్సవ ఉద్దేశ్యం. వాతావరణ నమూనాలను అంచనా వేయడంలో, వాతావరణ మార్పులను పర్యవేక్షించడంలోను, ప్రకృతి వైపరీత్యాలకు సిద్ధం చేయడంలోను, వాతావరణశాస్త్ర కీలక పాత్రను ఈ రోజు నొక్కి చెబుతుంది. వాతావరణ మార్పులు, విపరీతమై న వాతావరణ సంఘటనలు, పెరుగుతున్న సముద్ర మట్టాలు వంటి ప్రపంచ సవాళ్లను పరిష్కరించడంలోనూ వాతావరణ శాస్త్రం ఉపయోగపడుతుంది.

**ముందస్తు హెచ్చరిక వ్యవస్థ:**

2024 అత్యంత వేడి సంవత్సరం అని డబ్ల్యూఎంఒ ఇటీవల నిర్ధారించింది. సంక్లిష్ట పరస్పర చర్యలను అర్థం చేసుకోవడం, అంచనా వేయడం కోసం ప్రభావవంతమైన ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటుచేసుకోవడం చాలా అవసరం. వాతావరణ హెచ్చరిక కేంద్రాల ఖచ్చితమైన వాతావరణ సూచన, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు ప్రజలను అప్రమత్తం చేస్తాయి. ఇది వారి జీవ–



నోపాధి అల్లకల్లోలం కాకుండా కాపాడుతుంది. మానవ ప్రేరిత వాతావరణ మార్పు మరింత తీవ్రమైన వాతావరణ పరిస్థితులకు దారితీస్తున్నందున, ప్రభావవంతమైన బహుళ ప్రమాద ముందస్తు హెచ్చరిక వ్యవస్థల అవసరం గతంలో కంటే చాలా ముఖ్యమైనది. రాబోయే తుఫానులు, వరదలు లేదా కరువుల గురించి ప్రజలను హెచ్చరించే, సహాయక చర్యలను అందించే వ్యవస్థలు విలాసవంతమైనవి కావు. కానీ జీవితాలను రక్షించే, ఆర్థిక నష్టాలను తగ్గించే, పెట్టుబడిపై దాదాపు పది రెట్లు రాబడిని అందించే ఖర్చుతో కూడుకున్న సాధనాలు. ముందస్తు హెచ్చరికల వలన ఈ సమస్యలను పూర్తిగా పరిష్కరించలేకపోయినా చాలా వరకూ నష్టాన్ని నివారించవచ్చు. ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు ఇప్పటికే మరణాల సంఖ్యను తగ్గించడంలో సహాయపడ్డాయి. ప్రమాదకర వాతావరణం, నీరు లేదా వాతావరణ సంఘటనల వల్ల కలిగే నష్టాలను తగ్గించాయి.

**అంతరాలు మూసేయాలి:**

వాతావరణ ప్రమాదాలు పెరుగుతున్న కొద్దీ వీటి ఆవశ్యకత పెరుగుతూనే ఉంది. అయితే అత్యాధునిక సాంకేతికతతో ముందస్తు హెచ్చరిక వ్యవస్థ లు ఏర్పాటు చేయాలంటే ప్రపంచంలో కొన్ని దేశాలకు మాత్రమే సా ధ్యం అవుతుంది. అల్ప ఆదాయ దేశాలు ఈ వ్యవస్థలు నిర్మించు కోలేవు. ఇది ప్రపంచ దేశాల మధ్య అంతరాలను సృష్టిస్తుంది. కానీ అన్ని దేశాల ప్రజల ప్రాణాలను కాపాడటం, జీవనోపాధిని రక్షించడం, సమాజ స్థితిస్థాపకతను బలోపేతం చేయడం లాంటివి అన్ని దేశాల ఉమ్మడి బాధ్యత. దీని కొరకై ఈ అంతరాలను తగ్గించడం లేదా మూసివేయ వలసిన అవసరం ఎంతైనా ఉంది. అందువలన ఏడాది ఇతివృత్తంగా "ముందస్తు హెచ్చరిక అంతరాన్ని కలిసి మూసివేయడం" గా తీసుకో వడం జరిగింది. ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను పెంపొందించడంలో ప్రపంచ సహకార ప్రాముఖ్యతను ఈ థీమ్ నొక్కి చెబుతుంది.

ముందస్తు హెచ్చరిక అంతరాన్ని కలిసి తగ్గించడం ద్వారా, మనం సురక్షితమైన, మరింత స్థితిస్థాపకంగా ఉండే ప్రపంచాన్ని నిర్మించగలము.

**ఎంహెచ్ఇడబ్ల్యూఎస్ 2024 నివేదిక:**

బహుళ ప్రమాద ముందస్తు హెచ్చరిక వ్యవస్థల ప్రపంచ స్థితి ( గ్లోబల్ స్టేటస్ ఆఫ్ మల్టీ హజార్డ్ ఎర్లీ వార్నింగ్ సిస్టమ్స్– ఎంహెచ్ఇడబ్ల్యూఎస్) 2024 నివేదిక ప్రకారం 2015 నుండి ప్రపంచం అత్యధిక స్థాయిలో ముందస్తు హెచ్చరిక కవరేజీని నివేదించింది. తక్కువ సమగ్రమైన ఎంహెచ్ఇడబ్ల్యూఎస్ ఉన్న దేశాలు విపత్తు సంబంధిత మరణాల నిష్పత్తిని కలిగి ఉన్నాయని, ఇది 'గణనీయమైన' నుండి 'సమగ్ర' కవరేజ్ ఉన్న దేశాల కంటే దాదాపు ఆరు రెట్లు ఎక్కువగా ఉందని, దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ విపత్తు ప్రభావిత వ్యక్తులను కలిగి ఉన్నాయని నివేదించింది. 2024 నాటికి 108 దేశాలు బహుళ ప్రమాద ముందస్తు హెచ్చరిక వ్యవస్థలకు కొంత సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని తెలిపాయి. ఇది 2015లో 52 దేశాల కంటే రెట్టింపు కంటే ఎక్కువ. అందరికీ ముందస్తు హెచ్చరికలు అనేది 2027 చివరి నాటికి ప్రజల్ ప్రాణాలను రక్షించే ముందస్తు హెచ్చరిక వ్యవస్థల ద్వారా భూమిపై ఉన్న ప్రతి ఒక్కరినీ ప్రమాదకరమైన వాతావరణం, నీరు లేదా వాతావరణ సంఘటనల నుండి రక్షించేలా చేయాలని అంతర్జాతీయ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

**ప్రధానమైనవి నాలుగు:**

అందరికీ ముందస్తు హెచ్చరికల వ్యవస్థ అందుబాటులోనికి తేవడానికి నాలుగు విషయాలు ప్రధానమైనవి. అవి ఒకటి విపత్తు ప్రమాద పరిజ్ఞానం కలిగి ఉండాలి. రెండు ప్రమాదాల గుర్తింపు, పరిశీలనలు, పర్యవేక్షణ, విశ్లేషణ మరియు అంచనా వేయగలగాలి. మూడు హెచ్చరిక సమాచారాన్ని వ్యాప్తి చేయగలగాలి. నాలుగు ప్రతిస్పందించడానికి సంసిద్ధత కలిగి ఉండాలి. అయితే అంచనా సామర్థ్యాలు గణనీయంగా అభివృద్ధి చెందినప్పటికీ, పరిశీలన నెట్వర్క్లు, అంచనా ఖచ్చితత్వం, అధిక–నాణ్యత వాతావరణ, జలసంబంధమైన డేటాను పొందడంలో అంతరాలు అలాగే ఉన్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో జాతీయ వాతావరణ జలసంబంధమైన సేవలను బలోపేతం చేయడం వాతావరణ అనుకూలతకు మాత్రమే కాదు, ఇది ప్రపంచ స్థితిస్థాపకత, భద్రత ఆర్థిక స్థిరత్వానికి కూడా అవసరం.

**2030 కల్లా సాధించాలి:**

' అన్ని దేశాలలో వాతావరణ సంబంధిత ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలకు స్థితిస్థాపకత, అనుకూల సామర్థ్యాన్ని బలోపేతం చేయడంబీ వాతావరణ మార్పు చర్యలను జాతీయ విధానాలు, వ్యూహాలు, ప్రణాళికలలో సమగ్రపరచడంబీ వాతావరణ మార్పుల తగ్గింపు, అనుసరణ, ప్రభావ తగ్గింపు ముందస్తు హెచ్చరికపై విద్య, అవగాహన పెంచడం, మానవ సంస్థాగత సామర్థ్యాన్ని మెరుగుపరచడం చేయాలని' యుయన్ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో పదమూడవది తెలుపుతుంది. 2030 కల్లా ఇవి సాధించాల్సిన అవసరం ప్రపంచ దేశాల అన్నింటి మీద ఉంది.



**కింజరాపు అమరావతి**
**82472 86357**




%ం%: ప్రయాణీకులకు ఎయిర్ ఇండియా అద్భుతమైన ఆఫర్ ప్రకటించింది. జస్ట్ రూ. 599కే ప్రీమియం ఎకానమీ టికెట్లను అందిస్తున్నట్లు వెల్లడించింది. విమాన ప్రయాణం చేయాలనే పేద ప్రజల కలను నెరవేర్చేందుకు ఈ ఆఫర్ ప్రకటించినట్లు ఎయిర్ ఇండియా తెలిపింది. ఈ టికెట్ పొందిన ప్రయాణీకులు దేశంలోని ఏ రూట్లలో ప్రయాణించే అవకాశం ఉందో ఇప్పుడు తెలుసుకుందాం..

ధనవంతులు నిత్యం విమాన ప్రయాణాలు చేస్తున్నప్పటికీ, ఇప్పటికీ విమాన ప్రయాణాన్ని ఓ కలగా భావించే ప్రజలు ఎంతో మంది ఉన్నారు. అలాంటి వారి కలను నెరవేర్చడం తమ బాధ్యత అంటోంది టాటా గ్రూప్ నకు చెందిన ఎయిర్ ఇండియా విమానయాన సంస్థ. అందుకే తక్కువ ధరకు ప్రీమియం ఎకానమీ ఫ్లైట్ టికెట్లను విక్రయిస్తోంది. ఎయిర్ ఇండియా డొమెస్టిక్ విమానాల్లో ప్రీమియం ఎకానమీ టికెట్ ధరను కేవలం రూ. 599 నుంచి మొదలు పెట్టింది. ఇది సాధారణ ఎకానమీ ధరతో పోల్చితే చాలా తక్కువ కావడం విశేషం. ఈ ఆఫర్ రూట్, డిమాండ్ ను బట్టి మారుతుంది. అంతేకాదు, ఇండియాలో ప్రీమియం ఎకానమీ అందించే ఏకైక ఎయిర్ లైన్ ఎయిర్ ఇండియా. రూ. 599 ఆఫర్ ను ఉపయోగించి టికెట్ కొనుగోలు చేసిన ప్రయాణీకులు ఎయిర్ ఇండియాకు చెందిన 39 డొమెస్టిక్ రూట్లలో ఏదైనా ఒక మార్గంలో ప్రయాణించే అవకాశం కల్పిస్తోంది.

మధ్య తరగతి ప్రజలు విమానాయం చేయాలనేలా నిర్ణయం తీసుకోవడంతో పాటు అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేసింది. వారానికి 50 వేల సీట్లను డిస్కౌంట్ ధరలో అందించాలని నిర్ణయించింది. తాజాగా ఎయిర్ ఇండియా ప్రీమియం ఎకానమీ సీట్లను 30% పెంచింది. ఈ నేపథ్యంలో డిస్కౌంట్ ధరల్లో ప్రీమియం ఎకానమీ సీట్ల సంఖ్య వారానికి 65 వేలకు పెరిగింది. వీటిలో 34 వేల సీట్లను మెట్రో నగరాల మధ్య అందుబాటులో ఉంటాయని సంస్థ ప్రకటించింది.

ఎయిర్ ఇండియా తీసుకొచ్చిన రూ. 599 ఆఫర్ లో టికెట్లు కొనుగోలు చేసిన ప్రయాణీకులు దేశంలోని పలు కీలక నగరాలకు ప్రయాణం చేసే అవకాశం ఉంది. ఈ మేరకు రూట్ల వివరాలను విమానయాన సంస్థ ప్రకటించింది. ఢిల్లీ–ముంబై, ఢిల్లీ–బెంగళూరు, ఢిల్లీ–హైదరాబాద్, ముంబై–బెంగళూరు, ముంబై–హైదరాబాద్ రూట్లలో ఆఫర్ టికెట్ తో ప్రీమియం ఎకానమీ క్లాస్ లో ప్రయాణించే అవకాశం ఉంటుంది. అంతేకాదు, ప్రీమియం ఎకానమీ కస్టమర్లకు అదనపు బెనిఫిట్స్ కూడా అందిస్తోంది. ఫ్రీగా సీట్లు సెలెక్ట్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తోంది. చెక్ ఇన్, బోర్డింగ్, లగేజీకి ప్రయారిటీ కూడా ఉంటుందని ఎయిర్ ఇండియా సంస్థ ప్రకటించింది. ఈ ఆఫర్ ను ఉపయోగించుకునేందు ప్రయాణీకులు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ ఆఫర్ పట్ల ప్రయాణీకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# ఆనందమే ఆనందం

**ఆనందాన్ని ఎవరు కోరుకోరు? కానీ మనిషి ఎప్పుడూ ఏదో ఒక దిగులుతో ఆనందంగా ఉండటమనేదే మర్చిపోతున్నాడు. అందుకే ఆనందంగా ఉండాలంటూ తెలియజెప్పటానికి కూడా ఒక రోజును కేటాయించారు. 'అంతర్జాతీయ ఆనంద దినోత్సవం'. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు తమ జీవితంలో ఆనందంగా ఉండటం ఎంత ముఖ్యమో గ్రహించి ఆ దిశగా ఎల్లప్పుడూ చిరునవ్వుతో ఆనందంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఐక్యరాజ్యసమితి మార్చి 20ని ఆనంద దినోత్సవంగా ప్రకటించింది.**

ఆనందాన్ని ఎవరు కోరుకోరు? కానీ మనిషి ఎప్పుడూ ఏదో ఒక దిగులుతో ఆనందంగా ఉండటమనేదే మర్చిపోతున్నాడు. అందుకే ఆనందంగా ఉండాలంటూ తెలియజెప్పటానికి కూడా ఒక రోజును కేటాయించారు. 'అంతర్జాతీయ ఆనంద దినోత్సవం'. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు తమ జీవితంలో ఆనందంగా ఉండటం ఎంత ముఖ్యమో గ్రహించి ఆ దిశగా ఎల్లప్పుడూ చిరునవ్వుతో ఆనందం గా ఉండాలనే ఉద్దేశ్యంతో ఐక్యరాజ్యసమితి మార్చి 20ని ఆనంద దినోత్సవంగా ప్రకటించింది.

సమాజంలో ఉండే అసమానతలు తగ్గిపోయి, సుస్థిర అభివృద్ధి సాధించాలి. ప్రపంచంలో ఉండే ప్రతిఒక్కరూ తమ జీవితంలో ప్రగతి సాధించాలి అనే లక్ష్యంతో అంతర్జాతీయ ఆనంద దినోత్సవాన్ని 2012లో ప్రతిపాదించారు.

అంతర్జాతీయ ఆనంద దినోత్సవం సందర్భంగా తమ ఆనందాన్ని ఇతరులతో పంచుకోండి. అది ఎంత చిన్నదైన సరే మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఏదైనా సంతోషకర విషయాన్ని తెలియజేయండి. ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకోండి, ప్రోత్సహించుకోండి. ఇలా సంతోషకరమైన క్షణాలను ఆస్వాదించండి. ఎవరికైన పుట్టినరోజు, పెళ్లి రోజు ఉంటే వారికి శుభాకాంక్షలు తెలియజేయండి. మీరు చేసే చిన్న ఆత్మీయ పలకరింపు లేదా ఒక మెసేజ్ ఇంకొకరి మొఖంలో చిరునవ్వుని వెలిగించవచ్చు.

ఇష్టమైన వ్యక్తులతో గడపండి, మీ ఆలోచనలు పంచుకోండి. ఇలా ప్రపంచంలోని ప్రజలందరూ తమ సన్నిహితులతో, పొరుగువారితో ఒకరికొకరు సంతోష క్షణాలను ఆస్వాదిస్తే అది ఒకరినుంచి ఒకరికి వ్యాప్తి చెందుతుంది. ఈ క్రమంలో ప్రపంచమంతా ఆనందమయం అవుతుంది అని తెలియజెప్పటం, ప్రతిరోజూ ఆనందంగా ఉండటానికి అలవాటు చేసుకోవడం అంతర్జాతీయ ఆనంద దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం.

**ఆనందం అందరికీ కావాలి. మరి ఆనందం అంటే? ఎలా వస్తుంది! బాగా డబ్బు ఉంటే ఆనందమా? మంచి ఉద్యోగం ఉంటే ఆనందమా? ఉన్నత కుటుంబం లో పుడితే? గొప్ప హెూదా, అధికారం ఉ ం టేనో ఆనందమా!ఖరీదైన బంగ్లాలు, నగలు, దుస్తులు ఆనందమా!**

**మరి ఇవి అన్నీ ఉన్నవారు ఆనందంగా ఉన్నారా!**అని అడిగితే వారు లేదనే అంటున్నారు.అయితే మారు ఆనందం అంటే..."పశ్చాత్తాపం లేని ఆనందమే అసలైన ఆనందం" అని ప్రఖ్యాత తత్వవేత్త సోక్రటీస్ అన్నారు."మానవ జీవితానికి అర్థం,పరమార్థం ,ధ్యేయం ఆనందమే" అని అరిస్టాటిల్ చెప్పారు. ఆనందం బయటనుంచి నుంచి వచ్చేది కాదు, నీలో ఉన్నదే,నీనుంచి వచ్చేదే,నిన్ను నీవు తెలుసుకోవడమే అదే ఆనందమార్గం అని స్వామి వివేకానంద బోధించారు.

"అనుకునేది,చెప్పేది,చేసేది ఒకటే అయినప్పుడు అదే ఆనందం" అన్నారు మహాత్మా గాంధీ.

**ఆనందం అనేది తృప్తితో కూడిన ఒక సానుకూలమానసిక స్థితి.**

**విలువలు, బలాలతో సంతుల్యమైన,అర్థవంతమైన, సంతృప్తికరమైన జీవితం.**

**ఆనందం మనసుకు కలిగే అనుభూతి. దానిని ఎవరికి వారు అనుభవించాలి.**

**ఆనందంగా ఉంటే కలిగే లాభాలేంటి....**

**శారీరక, మానసిక ఆరోగ్యం బాగుంటుంది.**

**మానవసంభందాలు మెరుగ్గా ఉంటాయి.**

**వ్యక్తిగత, వృత్తిగత జీవితం వృద్ధి,ఆర్థిక స్థితి మెరుగవుతాయి.**

(మిగతా 8వ పేజీలో)



( 7వ పేజీ తరువాయి)



జీవితం అర్ధవంతమైన ఉంటుంది.ఆనందం లేకపోతే.....
వ్యాధినిరోధకశక్తి తగ్గి ,జీర్ణ, హృదయ, నిద్రా సంబంధ అనారోగ్యాలు, రక్తపోటు, గుండెజబ్బులు, స్ట్రోక్ వచ్చే అవకాశాలు పెరుగుతాయి. ఒత్తిడి, భయం,ఆందోళన, ఆత్మన్యూనత, అసంతృప్తి, అసహనం కృంగుబాటు వంటి మానసిక సమస్యలు పెరుగుతాయి.కుటుంబ,సామాజిక పరమైన సర్దుబాటు సమస్యలు ఏర్పడి మానవ సంబంధాలు క్షీణిస్థాయి.
కావున ఆనందంగా ఉండటం అందరికీ అవసరం. మరి ఆనందం ఎప్పుడు బాగచదువు,చదివాక,మంచి ఉద్యోగం, వచ్చాక,ఇల్లు,కారు, బంగ్లా,మంచి భాగస్వామి,మంచి ఆర్ధిక పరిస్థితి, వచ్చాకా, పిల్లలు,వారి చదువు లు వృద్ధి తరువాతా??
ఆనందం ప్రతిదశలోను,స్తితి లోను ఉండాలి.
ఆనందంగా ఉండాలంటే మొట్ట మొదటగా శారీరకంగా ఆరోగ్యం గా ఉండాలి.సమతుల పోషకాహారం ,శారీరకశ్రమ,వ్యాయా మం, నిద్ర తగినంత ఉండాలి.ఆనందానికి మూలం అంతరంగమే. సానుకూల ఆలోచనలతో ఒత్తిడి ని సమర్ధవంతంగా నియంత్రణ చేస్తూ,సంతుల్యమైన మానసిక స్థితి కలిగి ఉండాలి.సానుకూలమైన కుటుంబ, సామాజిక బంధాలను పెంపొందియించుకోవాలి.
సహనుభూతి, కృతజ్ఞతా భావం ఉండాలి. ఇతరులకు ఏదో రూపంలో సహాయం చేయడం వల్ల వచ్చే సంతృప్తి ,తద్వారా వచ్చేభావన ద్వారా ఎక్కువ ఆనందం కలుగుతుందని పరిశోధనలు తెలియజేస్తున్నాయి.దయ,సేవాభావం, ఆత్మసంతృపి ని ఆనందాన్ని ఇస్తాయి.
తక్కువ ఆశించి ఎక్కువ ఇవ్వడం అందానికి రాచ మార్గం.
అవసరాలు,సౌకర్యాలు,విలాసాలకు మధ్య తేడాలను గుర్తించి జీవించాలి.
మనతో మనం జీవితాంతం ఉంటాం కావున మనల్ని మనం పూర్తిగా ఆమోదించి ప్రేమించాలి,నిరంతరం స్వీయ మెరుగుదలకు కృషి చేయాలి.
వృత్తి వ్యాపారాలలో, పరిసరాలలోని వ్యక్తులతో సుహృద్భావం తో వ్యవహరించడమే సదా ఆనందమార్గం.
ప్రతి చిన్న ,పెద్ద పనిని ప్రణాళికాబద్దంగా,సమయనిర్వాహణ తో చేయడం వల్ల ఒత్తిడి, ఆందోళన లేకుండా తృప్తి ఆనందంతో జీవించవచ్చును.
చేసే ప్రతీ, ప్రతీ పనిని ఆహరంతీసుకున్నా, ఆటలాడిని,నడచిన, మాట్లాడిన ,వృత్తి నిర్వాహణను ,ఆస్వాదిస్తూ చేయాలి.సదానం దానికి ఇది ముఖ్యం.
వ్యతిరేక,నకారాత్మా ఆలోచనలు, అనవసర భయాలుతగ్గించుకోవాలి,మనం భయపడినంత,వూహించుకున్నంత ప్రతికూలంగా జీవితంలో సంఘటనలు ఉండవు.
గతంలో జరిగిన విషయాలను పదే, పదే గుర్తు చేసుకొని ఆలోచనలు చేస్తూ సమయం, ఆరోగ్యం వృధా చేయకుండా ,గత నుంచి పాఠాలు నేర్చుకుని,భవిష్యత్ పట్ల నమ్మకంతో, వర్తమానం లో జీవించడం అమిత ఆనందసోపానం.
క్షమగుణం కలిగి మనపట్ల వ్యతిరేకంగా వ్యవహరించినవారిని వీలైనంత త్వరగా క్షమించండం ద్వారా ప్రతీకార వాంఛ,క్రోధం, అసహనం, సమయవృధా తగ్గి ఆనందంగా ఉంటాము.



మన వలన ఎవరికైనా అసౌకర్యం కలిగితే నిజాయితీగా క్షమాపణ కోరాలి.మనకు ఇతరులు చేసిన ప్రతి చిన్న సహాయానికి కృతజ్ఞతలు తెలియజేయాలి,ఇవ్వన్నీ ఊహించనంత మానసిక స్వాంతన కలిగించి ఆనందంగా ఉంచుతాయి,చేసి చూడండి.
"మనీ ఈస్ గుడ్ సర్వెంట్ బాడ్ మాస్టర్"అని ఆంగ్ల సామెత. ధనాన్ని తెలివిగా పొదుపు,మదుపు, అదుపు చేస్తూ అత్యాశలకు, దురాశలకుపోకుండా ధనము కలిగించే ప్రయోజనాలుపొందాలి. ఆర్ధిక మోసాలకు,సైబర్ నేరాలకు మూలకారణం విద్యావంతుల అత్యాశే.
సమయాన్ని, ఆలోచనా సామర్థ్యాన్ని హరించి,వ్యతిరేక ఆలోచనలు కలిగించే సోషల్ మీడియా, ఓ.టి.టి,ఆన్లైన్ గేమ్స్ బానిసలు కారాదు, ఇటీవల నేరాలు చేస్తున్న నేరస్తులు అందరూ వీటినుంచే స్ఫూర్తి పొందాము అంటున్నారు.వీటితో జ్ఞాన వంతంగా వ్యవహారిస్తే ఆనందమే.
కొత్తభాషలు,ఆటలు,మంచి హాబీలు మంచి పుస్తకాలు,యోగ,ధ్యానం ,మైండ్ఫుల్నెస్ సాధన ఇవన్నీ ఆనందమార్గాలే.
శారీరక ,మానసిక శుభ్ర తతో చక్కని చిరునవ్వు తో కూడిన వస్త్ర ధారణ చక్కని అలంకారం ఆనంద. హేతువు.విజయం సాధిచినవారంత ఆనందంగా లేకపోవచ్చు కానీ ఆనందంగా ఉన్నవారు ఖచ్చితంగా విజయం సాధిస్తారు.ఆధ్యాత్మిక చింతన, సార్వజనీన ప్రేమ,సేవా భావం ద్వారా ఆనందం నిశ్చయముగా కలుగుతుంది.జీవరసాయన శాస్త్ర ప్రకారం ఆనందం మన మెదడులో తయారయ్యి,విడుదలయ్యే నాడీ రసాయనాల మీద ఆధారపడి ఉంటుంది. ప్రేమ పూర్వక స్పర్శ, ఆత్మీయత, సహాయం చేయడం,ఒక పని ని సకాలంలో పూర్తి చేయడం,విజయాలు సాధించడం, మనసుకు,శరీరానికి హాయినిచ్చే పనులు చేయడం, వెచ్చని సూర్యకాంతి, పచ్చని ప్రకృతి, రుచికరమైన ఆహారం, శారీరక శ్రమ, వ్యాయామం, మంచి ఆలోచనలు ద్వారా ఈ రసాయనాలు పొంద వచ్చును, ఇవన్నీ శాస్త్రీయం గా ఆనంద సాధకాలు.హాస్య చతురత, పరిమిత వైరాగ్యం.నిరంతరం ఆనందంగా ఉండాలనే సంకల్పంతో వీటిలో వీలైనన్ని సాధన చేస్తూ ఉంటే నిత్యానందమే.నిశ్చయముగా. జీవితం పట్ల ఉత్సాహంగా, గౌరవంగా, తృప్తితో,
కృతజ్ఞతతోఉంటే సదానందమే..
ఆనంద దినోత్సవ శుభాకాంక్షలు
..





రాపర్తి ప్రసాద్
కౌన్సెలింగ్ సైకాలజిస్ట్
7981486747

# పామాయిల్లో స్వావలంబన కోసం దేశం ప్రయత్నం

### నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్ - ఆయిల్ పామ్ తో మరింత ఊపందుకుంది

### -గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్-ఆయిల్ పామ్ బిజినెస్ సీఈఓ సౌగత నియోగి

2021లో ప్రారంభించబడిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్ – ఆయిల్ పామ్ విజయవాడ మరియు ఆంధ్రప్రదేశ్లోని పరిసర ప్రాంతాల లో రైతులకు కొత్త అవకాశాలను తెరిచింది. ప్రపంచ వినియోగంలో 38% వాటాతో భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ముడి పామాయిల్ దిగుమతిదారుగా కొనసాగుతోన్న వేళ , దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించడంతో పాటు విదేశీ మారకపు భారాన్ని తగ్గించడం ఈ మిషన్ లక్ష్యంగా పెట్టుకుంది.

స్థానిక రైతులకు తరచుగా ఆందోళన కలిగించే ఆయిల్ పామ్ యొక్క తొలి నాలుగు సంవత్సరాల కాలాన్ని అంతర పంట పద్ధతుల ద్వారా





నిర్వహించవచ్చు. రైతులు ఆయిల్ పామ్లతో పాటు స్వల్పకాలిక పంటలను పండించవచ్చు, చెట్లు పరిపక్వం చెందే వరకు అదనపు ఆదాయాన్ని పొందవచ్చు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్ – ఆయిల్ పామ్ వ్యవసాయ నిర్వహణ మరియు అంతర పంట కార్యకలాపాల కోసం నిర్దిష్ట సబ్సిడీల ద్వారా దీనికి మద్దతు ఇస్తుంది. విజయవాడ మరియు ఆంధ్రప్రదేశ్లోని ఇతర ప్రాంతాలకు ఎదురైన ఇటీవలి సవాళ్లు జాగ్రత్త పడాల్సిన ఆవశ్యకతను తెలిపాయి. 2023లో ఎఫ్ఎఫ్ బి ధరలు తగ్గినప్పుడు, మార్కెట్ హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ స్థిరమైన ఆదాయానికి హామీ ఇచ్చే నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్ – ఆయిల్ పామ్నిబంధనల పరిధిలోకి వారు పూర్తిగా రాకపోవడంతో స్థానిక రైతులు గణనీయమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితి రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల మధ్య మెరుగైన విధాన అమరిక అవసరాన్ని నొక్కి చెప్పింది. ఈ సమస్యల పరిష్కారానికి కీలక చర్యలు పామాయిల్ రంగం అభివృద్ధి చెందడానికి సహాయపడతాయి. మొదట గా, అమలులో అంతరాలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం స్థిర మైన వ్యాపార విధానాలను నిర్వహించడం , దీర్ఘకాలిక వృద్ధిపై దృష్టి పెట్టడం అవసరం.

దేశీయ ఉత్పత్తిని లాభదాయకంగా చేయడానికి మౌలిక సదుపాయాల అభివృద్ధి చాలా ముఖ్యమైనది. రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల మధ్య మెరుగైన సహకారం, పరిశ్రమ భాగస్వామ్యాలు ఈ ప్రాంత–నిర్దిష్ట సవాళ్లను పరిష్కరించడంలో సహాయపడుతుంది. ఇటీవల పామాయిల్ సహా వంట నూనెలపై దిగుమతి సుంకాలను సవరించడం ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ పామాయిల్ రంగానికి కొత్త ఊపునిచ్చింది. దాని అనుకూలమైన వాతావరణం, వ్యవసాయ నైపుణ్యంతో, ఈ ప్రాంతం భారతదేశం యొక్క పామాయిల్ స్వావలంబన మిషన్కు గణనీయంగా దోహదపడనుంది. పామాయిల్ ఉత్పత్తిలో దేశం ఆత్మనిర్భరత వైపు కదులుతున్నప్పుడు, ఆయిల్ పామ్ రైతులు ఈ పరివర్తన ప్రయాణంలో ముందంజలో ఉన్నారు.

### అనంతపురంలో బాధ్యతాయుతమైన నీటి నిర్వహణ ద్వారా

# నీటి భద్రతను సాధ్యం చేస్తోన్న అల్ట్రాటెక్



ఈ ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా, తాము దృష్టి సారించిన నీటి నిర్వహణ పద్ధతులు మరియు ప్రభావవంతమైన పాలనా వ్యవస్థల ద్వారా బాధ్యతాయుతమైన నీటి నిర్వహణ పట్ల తమ నిబద్ధతను అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ పునరుద్ఘాటిస్తుంది. అల్ట్రాటెక్ యొక్క నీటి నిర్వహణ ప్రయత్నాలు, యూనిట్ ప్రాంగణంలో , కంచెకు ఆవల ఉన్న ప్రాంతాలను, అంటే కంపెనీ కార్యకలాపాలను నిర్వహించే ప్రాంతాలలోని కమ్యూనిటీలను సైతం చేరుకుంటాయి.

ఆంధ్రప్రదేశ్లోని అనంతపురం జిల్లాలో వున్న అల్ట్రాటెక్ యొక్క ఇంటిగ్రేటెడ్ సిమెంట్ తయారీ యూనిట్, ఆంధ్రప్రదేశ్ సిమెంట్ వర్క్స్, నీటి సంరక్షణ పట్ల సమగ్ర విధానాన్ని కలిగి ఉంది. వారి నీటి సంరక్షణ కార్యక్రమాలలో ఒకటి వరుసగా నంద్యాల జిల్లా మరియు అనంతపురం జిల్లాలోని పెట్నికోట మరియు అయ్యవారిపల్లి గ్రామాలపై దృష్టి పెడుతుంది. ఇక్కడ తక్కువ వర్షపాతం, భూమి క్షీణత మరియు అతి తక్కువ పంట ఉత్పాదకత వంటివి గ్రామీణ జీవనోపాధికి చాలా కాలంగా అడ్డంకులుగా ఉన్నాయి. ఫలితంగా, ఈ ప్రాంతంలో సమగ్ర వాటర్షెడ్ నిర్వహణ కార్యక్రమాలను అమలు చేయడానికి యూనిట్ 2019–20లో ఐదు సంవత్సరాల కార్యక్రమాన్ని చేపట్టింది.

ఈ రోజు వరకు, ఆంధ్రప్రదేశ్ సిమెంట్ వర్క్స్ ఈ గ్రామాల్లో ఏడు వర్షపు నీటి ఇంకుడు గుంతల నిర్మాణాలను నిర్మించింది, ఇది భూగర్భజల స్థాయిలను గణనీయంగా పెంచుతుంది. ఈ నిర్మాణాలు 35,000 క్యూబిక్ మీటర్ల మొత్తం నీటి నిల్వ సామర్థ్యాన్ని సృష్టించాయి, జనవరి 2025 నాటికి 7 లక్షల క్యూబిక్ మీటర్ల వర్షపు నీటిని ఇవి సేకరించాయి. దీని వలన భూగర్భ జలాలు 2 నుండి 4 మీటర్ల వరకు గణనీయంగా పెరిగాయి, దాదాపు 346 హెక్టార్ల సాగు భూమికి నీటిపారుదల లభించింది.

గతంలో బంజరుగా ఉన్న 400 ఎకరాల భూమిని కూడా సాగులోకి తీసుకువచ్చారు, వ్యవసాయ ఉత్పాదకత , ఆదాయ భద్రతను పెంచారు. సమతుల్య పోషక వినియోగ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించే ప్రయత్నాలు ఈ గ్రామాల్లో నేల మరియు భూగర్భ జల కాలుష్యాన్ని తగ్గించడంలో కూడా సహాయపడ్డాయి. ఈ ప్రాజెక్ట్ నంద్యాల మరియు అనంతపురం జిల్లాల్లోని ఈ రెండు గ్రామాల్లో నివసిస్తున్న 500 గృహాలలో 2,000 మందికి పైగా ప్రజలకు ప్రయోజనం చేకూర్చింది.

అల్ట్రాటెక్ యొక్క సమగ్ర నీటి సంరక్షణ విధానం

కమ్యూనిటీ నీటి సంరక్షణ కార్యక్రమాలతో పాటు, అల్ట్రాటెక్ దాని తయారీ కార్యకలాపాలలో నీటి సంరక్షణకు బహుముఖ విధానాన్ని కూడా తీసుకు వచ్చింది. ఈ విధానంలో అయిపోయిన గని గుంటలను జలాశయాలుగా మార్చడం , పైకప్పుపై వర్షపు నీటి సేకరణ నిర్మాణాలను నిర్మించడం, పునర్వినియోగించబడిన నీటి వినియోగం పెరగడంతో పాటు తయారీ కార్యకలాపాలలో నీటి సామర్థ్యాన్ని పెంచే కార్యక్రమాలు ఉన్నాయి.

అల్ట్రాటెక్ తమ అనేక తయారీ యూనిట్లలో జీరో లిక్విడ్ డిశ్చార్జ్ (%గ్రాణ%) ప్లాంట్లను ఏర్పాటు చేసింది, దీని ద్వారా యూనిట్లలో 100 శాతం శుద్ధి చేసిన నీటిని తిరిగి ఉపయోగించుకునే అవకాశం లభిస్తుంది, తద్వారా మంచినీటిపై ఆధారపడటం తగ్గుతుంది. నీటి సామర్థ్య మెరుగుదల అవకాశాలను గుర్తించడానికి, రోజుకు 100 క్యూబిక్ మీటర్ల కంటే ఎక్కువ నీటి ఆధారపడటం ఉన్న దేశీయ ప్రదేశాలలో ఇది ద్వైవార్షిక నీటి ఆడిట్లను కూడా నిర్వహిస్తుంది.

ఆంధ్రప్రదేశ్ సిమెంట్ వర్క్స్ తమ యూనిట్ ప్రాంగణంలో అనేక నీటి సంరక్షణ కార్యక్రమాలను చేపట్టింది. ప్రారంభం నుండి, ఈ యూనిట్ తమ ప్రాంగణంలో 1.9 మిలియన్ క్యూబిక్ మీటర్లకు పైగా నీటిని సేకరించి, రీఛార్జ్ చేసి, తిరిగి ఉపయోగించుకుంది, ఒక్క FY24 లో మాత్రమే 1.2 లక్షల క్యూబిక్ మీటర్ల నీటిని ఆదా చేసింది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

ఆది సాయి కుమార్ ఒకప్పుడు మంచి మార్కెట్ ఉన్న హీరో. కానీ కొత్త హీరోల దూకుడు వల్ల ఇతను స్లో అయ్యాడు. అందువల్ల ఇతని సినిమాలు ఎప్పుడొస్తున్నాయో, ఎప్పుడు వెళ్ళిపోతున్నాయో కూడా చాలా మంది జనాలకి తెలీడం లేదు. ఇక ఇప్పుడు 'షణ్ముఖ' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. మరి ఈ సినిమాతోనైనా అతను ప్రేక్షకులను మెప్పించాడా? అనేది ఈ రివ్యూ ద్వారా తెలుసుకుందాం రండి :

**కథ :** సరైన అందుబాటులో లేని గ్రామాలూ ఇప్పటికీ ఎన్నో ఉన్నాయి. అలనాటి ఒక మారుమూల గ్రామానికి చెందిన విగాండ (చిరాగ్ జానీ). అతని భార్యకి ఆరు ముఖాలతో కురూపిగా ఉన్న పిల్లాడు జన్మిస్తాడు. దీంతో విగాండతో పాటు అతని కుటుంబ సభ్యులు బంధుమిత్రులు అంతా షాక్ అవుతారు. తర్వాత విగాండ తన కొడుక్కి విగాండ షణ్ముఖ అనే పేరు పెడతాడు. షణ్ముఖ కూరుపి నుండి అందంగా మారడానికి ఓ ప్రయత్నం చేస్తాడు ఆ విగాండ. మాంత్రికుడి సలహాతో అతను ఆ పని చేస్తాడు. మరోపక్క కార్తీ (ఆది సాయికుమార్) ఓ సిన్సియర్ పోలీస్ ఆఫీసర్. డ్రగ్స్ మాఫియా కోసం అతను ప్రారంభించిన ఓ ఆపరేషన్లో డిపార్ట్మెంట్ ఇచ్చిన పిస్టల్ పోగొట్టుకుంటాడు. ఇక అతని గర్ల్ ఫ్రెండ్ సారా (అవికా గోర్) క్రిమినాలజీపై రీసెర్చ్ చేస్తూ ఉంటుంది. తన ఏరియాలో మాయమవుతున్న అమ్మాయిలని కనుక్కోవడానికి ఆమె ప్రయత్నిస్తూ ఉంటుంది. అసలు అమ్మాయిలు ఎందుకు మాయమవుతున్నారు? దానికి విగాండకి సంబంధం ఏంటి? ఈ క్రమంలో కార్తీ పాత్ర ఏంటి? వంటి ప్రశ్నలకి సమాధానమే మిగిలిన సినిమా.




**విశ్లేషణ :** దర్శకుడు షణ్ముగన్ సప్పాని ఎంపిక చేసుకున్న పాయింట్ మంచిదే. సినిమా చాలా ఇంట్రెస్టింగ్ గా మొదలవుతుంది. 6 ముఖాలు కలిగిన కురూపి షణ్ముఖ జననం, అతన్ని అందగాడుగా చేయాలనే తండ్రి కోరిక.. నిజంగా ఇంట్రెస్టింగ్ లైన్. ఇదే మెయిన్ పాయింట్ గా కథ నడిపినా..ఆడియన్స్ ఎంగేజ్ అవుతారు. కానీ డ్రగ్స్, సోషల్ మెసేజ్ అన్నట్టు దర్శకుడు కథని వేరే వైపు డైవర్ట్ చేశాడు. అక్కడ కొంచెం తేడా కొడుకుతుంది. అయితే షణ్ముఖ మొహంలో షేడ్స్ అతని పాత్ర చుట్టూ వచ్చే సన్నివేశాలు క్యూరియస్ గానే అనిపిస్తాయి. ఏదేమైనా ఫస్ట్ హాఫ్ కొంచెం బాగానే సాగిన ఫీలింగ్ కలుగుతుంది. సెకండాఫ్ కి కూడా మంచి లీడ్ ఇచ్చాడు. క్లైమాక్స్ ముఖ్యంగా చివరి 20 నిమిషాల ట్రాక్ అల్లిన తీరు కూడా ఆకట్టుకుంటుంది. స్క్రీన్ ప్లే కాంప్లికేటెడ్ గా కాకుండా లైటర్ వేన్లా రాసుకుంటే.. ఆడియన్స్ కన్ఫ్యూజ్ అవ్వకుండా ఉండేవారు. రవి బస్రూర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగానే ఉంది. కథకి కొన్ని విజువల్స్ కి మంచి ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. నిర్మాణ విలువలు కూడా కథకి తగ్గట్టుగానే బాగానే ఉన్నాయి.

ఆది సాయి కుమార్ ఇందులో పోలీస్ ఆఫీసర్ గా చేశాడు. లుక్స్, మేనరిజమ్స్ విషయంలో తన మార్క్ చూపించాడు. అవికా గ్లామర్ కి మంచి మార్కులే పడతాయి. కానీ ఇందులో ఆమె పాత్రకి పలికించిన హావా భావాలు పెద్దగా ఆకట్టుకోవు. ఆదిత్య ఓం కొంత గ్యాప్ తర్వాత మంచి పాత్ర చేశాడు. చిరాగ్ జానీ పాత్ర ఓకే. అతను కూడా బాగానే చేశాడు. నిర్మాత షణ్ముగం సప్పాని నటుడిగా కూడా ఆకట్టుకునే ప్రయత్నం చేశాడు. ఇక చిత్రం శీను, అరియానా గ్లోరీ, సి.వి.ఎల్ నరసింహారావు, ముక్తార్ ఖాన్ వంటి వాళ్ళు తమ పాత్రల మేరకు బాగానే చేశారు.

ప్లస్ పాయింట్స్ : కాన్సెప్ట్, ఫస్ట్ హాఫ్, నేపథ్య సంగీతం, నిర్మాణ విలువలు

మైనస్ పాయింట్స్ : టిపికల్ స్క్రీన్ ప్లే, సెకండాఫ్ స్టార్టింగ్ పోర్షన్స్

మొత్తంగా 'షణ్ముఖ' ఈ మధ్య కాలంలో ఆది సాయి కుమార్ నుండి వచ్చిన సినిమాల్లో బెటర్ మూవీ అని చెప్పొచ్చు. సెకండాఫ్ ని కొంచెం గ్రిప్పింగ్ గా రాసుకుని ఉండుంటే.. కచ్చితంగా ఇది మరింతగా ఆకట్టుకుని ఉండేది.

---

ఈవారం పలు చిన్న సినిమాలు థియేటర్లలో సందడి చేయగా అందులో 'కిల్లర్ ఆర్టిస్ట్' కూడా ఒకటి. ఇందులో సంతోష్ కల్వచెర్ల, క్రిషేక పటేల్ హీరోహీరోయిన్‌గా నటించారు. దీనిని ఎస్.జె.కె. ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్‌పై జేమ్స్ వాట్ కొమ్ము నిర్మించారు. సత్యం రాజేశ్, ప్రభాకర్, వినయ్ వర్మ, తనికెళ్ల భరణి, భద్రమ్, తాగుబోతు రమేష్, సుదర్శన్, పి కిరీటీ, వెంకీ మంకీ, సోనియా ఆకుల, స్నేహమాధురి శర్మ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటించారు. రతన్ రిషి 'కిల్లర్ ఆర్టిస్ట్ మూవీని డైరెక్ట్ చేశాడు. టాలీవుడ్ ప్రెస్టీజియస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ అయిన మైత్రీ మూవీ మేకర్స్ చేతుల మీదుగా ఈ సినిమా నైజాం ఏరియాలో విడుదలయ్యింది. స్పెషల్‌గా మీడియా కోసమే ఈ సినిమాకు సంబంధించిన ప్రివ్యూ ఏర్పాటు చేశారు. రొమాంటిక్ థ్రిల్లర్ కథ, అందులో ఫ్యామిలీ బ్యాక్‌డ్రాప్.. ఇలా రెండు వేర్వేరు జోనర్లను కలిపి తెరకెక్కించిన ఈ సినిమా ప్రేక్షకులను ఎలా ఆకట్టుకుందో చూద్దాం..

**కథ :** పిచ్చ రవి (బాహుబలి ప్రభాకర్) అమ్మాయిలను అత్యాచారం చేస్తూ ఆపై వారిని దారుణంగా హత్య చేస్తుంటాడు. అతడిని పట్టుకోవడం కోసం సీఐ ప్రకాశ్ (సత్యం రాజేష్) పెద్ద స్కెచ్ వేసి పట్టుకుంటాడు. కానీ పట్టుకున్న తర్వాత జైలుకు తరలించే క్రమంలో అతడు ప్రకాశ్‌తో సహా మరో ఆరుగురు పోలీసులపై దాడి చేసి తప్పించుకుని పారిపోతాడు. ఇక మరోవైపు విక్కీ (సంతోష్ కల్వచెర్ల), జాను (క్రిషేక పటేల్)లు పీకల్లోతు ప్రేమలో ఉంటారు. వీరి ప్రేమ జాను తల్లికి నచ్చదు. అదే సమయంలో విక్కీ చెల్లెలు (స్నేహ మధురిశర్మ)ను ఎవరో కిరాతకంగా హత్య చేస్తారు. చెల్లి చనిపోయిన బాధలో విక్కీ డిప్రెషన్‌లోకి వెళ్లిపోతాడు. ఎలాగైనా తన చెల్లిని చంపిన వాళ్లను పట్టుకుని పగ తీర్చుకోవాలని చూస్తూ ఉంటాడు. మరి విక్కీ చేతికి తన చెల్లిని చంపిన హంతకులు చిక్కుతారా? అసలు పిచ్చ రవి ఎందుకు సీరియల్ కిల్లర్‌గా మారాడు? లాంటి కథ తెలియాలంటే సినిమా చూడాల్సిందే..




**విశ్లేషణ :** ఒక సీరియల్ కిల్లర్ కథ ఇది. ఒక కళగా భావించి హత్యలు చేస్తే ఎలా ఉంటుందో ఈ సినిమాలో చూపించారు. తరచుగా మన చుట్టూ సమాజంలో, వార్తల్లో చూస్తున్న కొన్ని నిజమైన సంఘటనలు చూసి, వాటి నుండి ఇన్‌స్పైర్ అయ్యి ఈ కథ రాసుకున్నాడు దర్శకుడు రతన్ రిషి. పరువు హత్యలు, సైకోలుగా మారి కొందరు చేసే హత్యాచారాలు, హత్యలు బేస్ చేసుకొని ఈ కథను రాసుకున్నాడు. ఇక ఇలాంటి థ్రిల్లర్ కథ చుట్టూ ఒక ఫ్యామిలీ బ్యాక్‌డ్రాప్‌ను కూడా క్రియేట్ చేశాడు దర్శకుడు. అసలు ఈ సినిమాలో జరిగే సీరియల్ మర్డర్స్ ఒకరు చేస్తున్నారా? ఇద్దరు చేస్తున్నారా? అనే అనుమానాలను కూడా ప్రేక్షకుల్లో కలుగుతాయి.

ఇంటర్వెల్ బ్యాంగ్‌తో అసలు కథ మొదలవుతుంది. ఇందులో విపరీతమైన వైలెన్స్‌తో పాటు ఓ అందమైన అన్నా చెల్లెళ్ల స్టోరీని కూడా యాడ్ చేయడంతో ఎమోషనల్ యాంగిల్ వర్కవుట్ అయ్యింది. ఫ్యామిలీ బ్యాక్‌డ్రాప్ నుంచి ఈ కథ మొదలయ్యి రొమాంటిక్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా టర్న్ తీసుకోవడమే సినిమాలో హైలెట్. సినిమా మొత్తం చాలావరకు ప్రేక్షకులు ఆసక్తితో చూసేంత ఎంగేజింగ్‌గానే ఉంటుంది. ఈ 'కిల్లర్ ఆర్టిస్ట్' ఆడియన్స్‌కు ఒక కొత్త సినిమాటిక్ ఫీల్‌ను అందించడం ఖాయం. మీ ఫేవరెట్ జోనర్ సస్పెన్స్ థ్రిల్లర్ అయితే ఈ సినిమా మీకు ఫుల్ మీల్స్.

**నటీనటుల విషయానికి వస్తే..** హీరో సంతోష్ లుక్ మాస్ ఆడియన్స్‌ను ఆకట్టుకునేలా ఉంటుంది. తను లవర్ బాయ్‌గా మాత్రమే కాదు.. రివెంజ్ తీసుకునే మాస్ హీరోగా కూడా కనిపిస్తాడు. తన యాక్టింగ్ చూస్తుంటే హీరోకు మంచి భవిష్యత్తు ఉంది అనిపిస్తుంది. హీరోయిన్ పాత్ర పర్వాలేదు అనిపిస్తుంది. ఆమె తల్లి పాత్రలో పులి సీత మెప్పించారు. గయ్యాళిగా కనిపించే పాత్ర అయినా ఆమె పాత్రకు ఒక ఇంట్రెస్ట్ ఫ్లాష్‌బ్యాక్‌ను యాడ్ చేశాడు దర్శకుడు. చెల్లి పాత్రలో మాధురి శర్మ బాగా నటించింది. ఇక సినిమా మొత్తం బాహబలి ప్రభాకర్ పాత్రపైనే నడుస్తుంది. సినిమా మొత్తం అతని మీదనే నడుస్తుంది. ఒక సైకో కిల్లర్‌గా తన నటన భయపెడుతుంది. సత్యం రాజేష్ పాత్ర బాగుంది. మిగతా నటీనటులు కూడా తమ తమ పాత్రలకు చాలావరకు న్యాయం చేసే ప్రయత్నం చేశారు.

ఈ సస్పెన్స్ థ్రిల్లర్ చివరి వరకు సస్పెన్స్‌తో కొనసాగుతూ ప్రీ క్లైమాక్స్‌లో ట్విస్ట్ రివీల్ చేయడం అనేది బాగుంది. దానికి తోడు దర్శకుడి స్క్రీన్ ప్లే మెప్పించేలా ఉంటుంది. సురేష్ బొబ్బిలి అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ థ్రిల్లింగ్ సీన్స్‌లో ఆడియన్స్ థ్రిల్ అయ్యేలా చేసింది. సినిమాటోగ్రాఫీ కూడా బాగుంది. ఎడిటింగ్ ఇంకాస్త బాగుంటే సినిమా మరింత బాగుండేది అనే ఫీలింగ్ ఆడియన్స్‌కు కలగొచ్చు. నిర్మాతలు ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా ఒక క్లారిటీ సినిమాను ప్రేక్షకులకు అందించారు.

---

ఈ మధ్యకాలంలో ప్రతి ఒక్కరూ కూడా సినిమా తీసి పాపులారిటీ సంపాదించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. అలా కొత్త వారు ఎక్కువగా ఇండస్ట్రీలోకి వచ్చి సినిమాలు రిలీజ్ చేస్తున్న విషయం తెలిసిందే. మరి ప్రమోషన్స్ లోపమో లేక వారి గురించి తెలియకనో తెలియదు కానీ ఆ సినిమాలు మాత్రం రిలీజ్ అవుతున్నాయి కానీ పూర్తిగా రీచ్ అవడం లేదు. కానీ కొంతమేర ప్రమోషన్స్ చేసి పబ్లిక్ లోకి వెళితే ఆ సినిమాలకు మంచి ఆదరణ కూడా లభిస్తోంది. ఇంకొన్ని సినిమాలు మాత్రం సినిమా పూర్తయ్యాక విడుదల చేయాలి కాబట్టే సినిమాను విడుదల చేస్తున్నారు. దీనికి తోడు ఈ మార్చి నెల మూడవ వారం పెద్దగా చెప్పుకోదగ్గ సినిమాలేవి విడుదల కావడం లేదు. ఈ క్రమంలోనే చిన్న సినిమాలు రిలీజ్ అయ్యి ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి.అలా తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'అనగనగా ఆస్ట్రేలియాలో'. మరి ఈ సినిమా ఎంతవరకు ప్రేక్షకులను ఆకట్టుకుందో చూద్దాం..

**కథ..** సహన ఆర్ట్స్ క్రియేషన్స్ పై డీ.టీ.ఆర్ శ్రీనివాస్ నిర్మించిన ఈ చిత్రంలో జ్యోతినాథ్ గౌడ్, సాన్య భట్నాగర్, జెడిఆర్ చెరుకూరి, రిషి ప్రధాన పాత్రలో నటించగా.. చంద్రశేఖర్ కొమ్మాలపాటి, ప్రభ అగ్రజా కీలకపాత్రలు పోషించారు తారకరామా ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఈ సినిమాలో హీరో ఒక క్యాబ్ డ్రైవర్ గా హ్యాపీగా, సింపుల్ గా జీవితాన్ని లీడ్ చేస్తూ ఉంటాడు. మరొకవైపు హీరోయిన్ తన చదువు కోసం చిన్న చిన్న అసైన్మెంట్స్ రాసి, డబ్బులు సంపాదిస్తూ.. అలా వచ్చిన డబ్బుతో ఫీజులు కడుతూ చదువుకుంటూ వుంటుంది. ఇక అదే సమయంలో ఒక రాజకీయ నేత,తన కొడుకుని రాజకీయాల్లోకి తీసుకురావాలని ప్రయత్నం చేస్తాడు. కానీ ఒక రహస్యం కారణంగా అది




వీలుపడదు. దాంతో రహస్యాన్ని వెతికి తీయడానికి ఒక క్రిమినల్ ని కూడా హైర్ చేస్తారు. ఇక అదే సమయంలో ఒకరోజు హీరోయిన్ తన అసైన్మెంట్ డబ్బులు తీసుకోవడానికి, ఒక వ్యక్తి రూమ్ కి వెళ్తే పొరపాటున ఆ క్రిమినల్ రూమ్ లోకి వెళ్లి అక్కడ చిన్నగా కొన్ని సామాన్లను కూడా ఆమె దొంగలిస్తుంది. ఇక అసలు విషయం ఏమిటంటే.. ఆ రూమ్ లోనే అతి పెద్ద స్కాం నడుస్తూ ఉంటుంది. తెలియకుండానే ఆ క్రిమినల్ కేసులో ఆమె కూడా ఇరుక్కుంటుంది. ఇక తర్వాత ఆ క్రిమినల్ కేస్ నుండి ఆమె ఎలా బయటపడింది..? రాజకీయ నేత కొడుకు పాలిటిక్స్ ఎంట్రీకి అడ్డుగా మారిన ఆ రహస్యం ఏమిటి? ఆ రహస్యాన్ని ఎవరు చేధించారు? అనే ఉత్కంఠ భరితమైన అంశాలతో ఈ సినిమా కథను చాలా అద్భుతంగా తెరకెక్కించారు.

**విశ్లేషణ:** ఈ సినిమా పూర్తి థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో కామెడీ, రొమాన్స్, స్కాం, బ్యాక్ డ్రాప్ ఇలా అన్ని కోణాలలో బ్యాలెన్స్ చేస్తూ కథ సాగుతుంది. ఇక క్లైమాక్స్ ఆడియన్స్ కూడా ఊహించి ఉండరు. మ్యూజిక్, స్క్రీన్ ప్లే, నటీనటుల నటన అన్ని కూడా సినిమాకు పునాదిగా మారాయి. ఇక సినిమా ఫస్ట్ హాఫ్ లో కామెడీ ట్రాక్ ఆడియన్స్ ను కడుపుబ్బా నవ్విస్తుంది. ముఖ్యంగా ఆ రహస్యాన్ని వెతికే ఇద్దరు వ్యక్తుల మధ్య సాగే కామెడీ సినిమాకే హైలెట్. అలాగే ఈ క్రిమినల్ కేసులో హీరోయిన్ ఎలా చిక్కుకుంది? అనే విషయం సస్పెన్స్ గా మార్చారు. ఇక హీరో ఎంట్రీ అయితే హీరోయిన్ తన ప్రాణాల కోసం పరుగు తీయగా అనుకోకుండా హీరోని కలుస్తుంది.అలా ఈ అంశాలు ఆడియన్స్ కి ఒక కొత్త అనుభూతిని కలిగిస్తాయి.హీరో తన ఊరి అభివృద్ధి కోసం మంచి పనులు చేస్తూ.. ఒక స్కూల్ కూడా కట్టాలని డబ్బు కోసం ప్రయత్నాలు చేస్తూ ఉంటాడు. అయితే హీరోయిన్ దగ్గర చాలా పెద్ద మొత్తంలో డబ్బు ఉన్నా.. అది ప్రమాదకరమైన డబ్బు కావడంతో తీసుకోవాలా? వద్దా? రిస్కు ఎందుకు అనే కన్ఫ్యూజన్లో కూడా పడిపోతాడు. చివరికి ఇది దొంగ డబ్బే కదా.. మంచి పనికి ఉపయోగిద్దాం అనుకొని ప్లాన్ మొదలు పెడతాడు. అలా హీరో కూడా ఆ స్కామ్ లో ఇరుక్కుంటాడు. ఆ డబ్బుతో స్కూల్ కట్టించలేక దేశం వదిలి వెళ్ళిపోవాలనుకుంటాడు. సడన్ ట్విస్ట్ అప్పుడే మొదలవుతుంది. ఆ డబ్బులు ఎవరో ఎత్తుకెళ్లిపోతారు..

ఇక క్లైమాక్స్ విషయానికి వస్తే అసలు సీక్రెట్ అప్పుడే బయటకు వస్తుంది. హీరోయిన్ దొంగలించిన వస్తువులలో ఒక మెమొరీ కార్డు వుంటుంది. అందులో అతిపెద్ద స్కాంకి చెంది వీడియో ఉంటుంది. ఆ పొలిటిషన్ కొడుకు నిజంగా ఎవరో తెలుసుకొని దాన్ని బ్రోకర్ కి అమ్మి డబ్బు తీసుకుంటారు. కానీ చివరికి ఆ డబ్బు కూడా స్కామ్ అవుతుంది. చివరికి హీరో ,హీరోయిన్ చేతిలో ఏమీ మిగలదు. కానీ హీరో మాత్రం ప్లాన్ చేసి మరీ ఆ డబ్బు తిరిగి తెచ్చుకుంటాడు. ఇలా స్టోరీ కూడా ఒక ఇంట్రెస్టింగ్ ట్విస్ట్ తో ముగిస్తుంది

(గమనిక: వ్యక్తిగత జాతకము అనగా వ్యక్తి పుట్టి నపుడు అతని సమయం, స్థలం, జన్మ వివరాలు ఆధారముగా నిర్మించిన జన్మకుండలి ప్రకారము వ్యక్తికి నడుస్తున్న దశలు, అంతర్దశలు ప్రధానము. గోచారం ఫలితాలు చూసుకునేటప్పుడు ప్రధానముగా వ్యక్తిగత జాతకము లోని దశ అంతర్దశలు కూడా కలిపి చూసుకోవాలి. గోచార రీత్యా రాశి ఫలాలు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గా ఉంటే రాశి ప్రస్తుత అశుభ ఫలితాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు)


నిర్వహణ :
స్వర్ణకంకణ సన్మానిత,
జ్యోతిష్య చూడామణి,
జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద
డా॥ఈడ్పుగంటి పద్మజారాణి
91 9849250852,
91 7506976164
padma.suryapaper@gmail.com




# 23.3.2025 నుండి 29.3.2025 వరకు ద్వాదశ రాశి ఫలితాలు



## మేష రాశి

అశ్విని 1,2,3,4 పాదములు , భరణి 1,2,3,4 పాదములు కృత్తిక 1వ పాదము

వారం ప్రారంభంలో చంద్రుడు ప్రభావం వల్ల తల్లిదండ్రుల సౌకర్యం కొరకు ఆలోచనలు అధికం చేస్తారు, కుటుంబంలో కార్యక్రమ కొరకు తండ్రి ఆర్థిక సహకారంతో ముందుకు వెళతారు. ఆధ్యాత్మిక విషయాలలో మిత్రులు కొలీగ్స్ తో కలసి దగ్గర ప్రయాణాలు, పెద్దలు గురువులను కలుస్తారు వారి ఆశీస్సులు తీసుకుంటారు. వృత్తిపరమైన విషయాల్లో బాధ్యతలు అధికంగా ఉంటాయి. శ్రమ శ్రమకి తగిన గౌరవం, ఆర్థిక లాభాలు అన్నప్పటికీ వ్యక్తులతో విభేదాలు అభిప్రా య బేధాలు రాకుండా ముందుకు సాగాలి. వృత్తిపరమైన అంశాలలో ఆలస్యాలు ఆటంకాలు వాహన సంబంధమైన విషయాలు ఇబ్బందులు కలిగించినప్పటికీ కుటుంబ వాతావరణం సామాన్యంగా ఉంటుంది. వారం చివరిలో గృహ వాహన విషయాలు కొంత సంతృప్తికరం



## వృషభరాశి

కృత్తిక 2,3,4 పాదములు ,రోహిణి 1,2,3,4 పాదములు మృగశిర 1,2 పాదములు

రాశి వారికి వారం ప్రారంభంలో కమ్యూనికేషన్, ప్రయాణాలు విషయంలో ఇబ్బందులు, ముఖ్యమైన ఆత్మీయులైన వ్యక్తులు అభిప్రాయ బేధాలు రాకుండా జాగ్రత్త పడాలి. ఆకస్మిక లాభాలు సమానంగా అనవసరమైన ఖర్చులు చికాకును కలిగిస్తాయి. విద్యాపరమైన విషయాలలో దూర ప్రయాణాలు, విదేశీ విద్య మిత్రుల ప్రోత్సాహంతో ముందుకు ప్రయత్నాలు చేస్తారు. శ్రమకు తగిన గుర్తింపు గౌరవం, సామాజిక సేవ చేస్తారు. వృత్తి సంబంధమైన విషయాలు కొంత ఒత్తిడితో కూడిన గౌరవాన్ని, అధిక బాధ్యతల్ని తెస్తుంది. భాగస్వామ్య వ్యవహారాల్లో ఉద్వేగాలకు లోను కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. సమయానికి ఆహార స్వీకరణ అవసరము. నూతన విషయాలు తెలుసుకుంటారు. విద్యార్థులకు విద్యాసంబంధమైన విషయాలు కొంత శ్రమ



## మిధున రాశి

మృగశిర 3,4 పాదములు, ఆరుద్ర 1,2,3,4 పాదములు పునర్వసు 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో ఆర్థిక విషయాలు అనుకూలంగా ఉంటాయి, నూతన మిత్రత్వాలు, స్నేహ సంబంధాలు అభివృద్ధి చెందుతాయి. ఇంతకుముందు ఇబ్బంది పెట్టిన వ్యక్తులు మిత్రులుగా మారడానికి అవకాశం ఉంది. బకాయి పడిన పాత రుణములు అందుకుంటారు. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వారం మధ్యలో ముఖ్యమైన విషయాలు వాయిదా పడే అవకాశం ఉంది, మధ్యవర్తిత్వం పనికిరాదు, ఆర్థిక విషయాలు, ప్రయాణాలు, పరిచయాలు విషయాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. తండ్రి యొక్క ఆరోగ్యం ఆలోచన చేస్తారు, మాటల వల్ల ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వారం చివరిలో వృత్తి విషయంలో ఎక్కువ ఒత్తిడి లోనవుతారు,



## కర్కాటక రాశి

పునర్వసు 4వ పాదము పుష్యమి 1,2,3,4 పాదములు ఆశ్లేష 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో కొంత అసంతృప్తిగా ఉన్నప్పటికీ ఆగిన పనులు పూర్తి చేయడానికి సంకల్పం తీసుకుంటారు, వృత్తిలో వ్యక్తుల స్వార్థపూరితమైన మనస్తత్వం మీకు చికాకును కలిగిస్తుంది, వృత్తి సంతానము సంబంధించిన అంశాలు ఒత్తిడిని, నిద్రలేమిని కలిగిస్తూ సహనాన్ని కోల్పోయేలా చేస్తాయి. వృత్తిపరంగా నూతన వ్యక్తులను కలుస్తారు గౌరవం పెరుగుతుంది, ఆధ్యాత్మిక వృత్తికి నూతన అవకాశాలు ఆధ్యాత్మిక ఆలోచనలు. ప్రయాణాల సంకల్పం. మిత్రులను బంధువుల్ని కలుస్తారు. భాగస్వామితో కలిసి కొన్ని నిర్ణయాలు వృత్తికి సంబంధించి, సంతాన అభివృద్ధికి సంబంధించి గట్టిగా తీసుకుంటారు. వారం చివరిలో శారీరక మానసిక ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోవాలి, ముఖ్యమైన విషయాలు ఆటంకాలు, శ్రమ తిరుగుడు, అధిక ఖర్చు



## సింహ రాశి

మఖ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు ఉత్తర 1వ పాదము

ఈ రాశి వారికి వారం ప్రారంభంలో మానసిక ప్రశాంతత తక్కువగా ఉంటుంది అధిక ఆలోచనలు చికాకును కలిగిస్తాయి. నూతన దీర్ఘకాలిక పెట్టుబడుల కొరకు, భూ సంబంధ అంశాల కొరకు తల్లితండ్రులను సంప్రదిస్తూ ఆలోచనలు చేస్తారు. ఆరోగ్య శ్రద్ధ అవసరము రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి ప్రయత్నాలు చేస్తారు ఆరోగ్య విషయాని నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన సమయంలో వైద్యులను సంప్రదించటం మేలు. భాగస్వామ్య వ్యవహారాల్లో రుణముల విషయంలో ఆకస్మిక ఖర్చులు. వారం మధ్యలో నూతన మిత్రులు, సమావేశాలు జీవిత భాగస్వామితో కలిసి రిసార్ట్స్ వంటి ప్రదేశాలకు వెళ్లడానికి ప్రయత్నాలు చేస్తారు. వారం చివరిలో ఆరోగ్య మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి, ఒత్తిడి అలసట అపార్థాలకు అవకాశం రాకుండా చూసుకోవాలి.



## కన్యా రాశి

ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు చిత్త 1,2 పాదములు

వారం ప్రారంభంలో నూతన గృహ వాహన విషయాలు, తల్లి ఆరోగ్యం, స్థిరాస్తులు, విద్యార్థులకు విద్యాసంబంధ విషయాలు, అనుకూలంగా ఉంటాయి. సంతాన అభివృద్ధి విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసు కుంటారు. వారి ఆరోగ్య విషయంలో, వ్యక్తిగత వృత్తిపరమైన విషయాలలో కొత్త ఆలోచనలు చేస్తారు. ఆలస్యంగా నైనా మీ ఆలోచనలు ఫలిస్తాయి, అన్నదమ్ములతో, ముఖ్యంగా ఆత్మీయులేని మిత్రులతో విభేదాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వారం చివరిలో రుణాలు చెల్లిస్తారు శత్రువుల మీద విజయం సాధిస్తారు నైపుణ్యాలు పెంచుకుంటారు. నూతనవృత్తులకు అవకాశాలు.అయినప్పటికీ భాగస్వామితో విభేదాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వ్యక్తిగత ఆరోగ్య విషయం మీద శ్రద్ధ తీసుకుంటూ వైరాగ్యపు ఆలోచనలని, ఆత్మీయ సంబంధాల్లో అపార్థాలు



## తులారాశి

చిత్త 3,4 పాదములు స్వాతి 1,2,3,4 పాదములు , విశాఖ 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో కొలీగ్స్, క్రింద పనిచేసే వ్యక్తులు కొంత వరకు సహకరిస్తారు, నిర్ణయి సామర్థ్యం బాగుంటుంది, వృత్తిపరమైన బాధ్యత పెరుగుతుంది. జీవిత భాగస్వామి సహకారంతో క్రొత్త ఆలోచనలు శ్రీకారం చుడతారు. తోబుట్టువులని సంప్రదిస్తారు. మాటలతో అపార్థాలు రాకుండా చాకచక్యంగా వ్యవహరించాలి. వృత్తి చేయు ప్రదేశంలో వాహన సంబంధం అయిన విషయాలలో ఎక్కువ ఫోకస్ చేస్తారు. గృహ వాహన స్థిరాస్తి సంబంధ అంశాలు చర్చకి వస్తాయి. తల్లి ఆరోగ్యం బాగుంటుంది విద్యార్థుల శ్రమ అనుకూలంగా ఉంటుంది విషయాలు నేర్చుకుంటారు సమయానికి ఆహార స్వీకరణ చేస్తారు మానసిక ప్రశాంతత సామాన్యంగా ఉంటుంది. ఆలోచనలు సృజనాత్మకంగా లాభసాటిగా ఉంటాయి సంతానము అభివృద్ధి



## వృశ్చిక రాశి

విశాఖ 4 పాదము అనురాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ఠ 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో కుటుంబ వాతావరణ కొంచెం చికాకుగా ఘర్షణగా ఉంటుంది మాటల వల్ల అపార్థాలకు అవకాశం ఉంది శ్రద్ధ తీసుకోవాలి అనుకోని శత్రుత్వాలు చికాకును కలిగిస్తాయి. జీవిత భాగస్వామి సంతానంతో కలిసి ఆధ్యాత్మిక ప్రయాణాల కొరకు ఆలోచనలు, ప్రయత్నాలు చేస్తారు. అనవసర ఆటంకాలతో పెట్టుకున్న పనులు, ప్రయాణాలు ముందుకు సాగవు. వారం మధ్యలో సామర్థ్యాలు పెరిగిన శక్తి మించి కృషి చేసిన ఇరుగుపొరుగు, తోబుట్టువులతో కొంత ఘర్షణాత్మకమైన అవకాశాలు అపార్థాలు అధికంగా ఉంటాయి. డ్రైవింగ్ చేసేవారు జాగ్రత్తలు తీసుకోవాలి వాహన విషయంలో గృహం విషయంలో చికాకులు అధిక మొత్తంలో ఉంటాయి. వాటికి సంబంధించి అధిక అనవసరమైన ఖర్చులు తీవ్ర మనస్థాపాన్ని కలిగిస్తాయి. ప్రశాంతత లోపిస్తుంది. వారాంతంలో విందు వినోదాలు



## ధనస్సు రాశి

మూల 1,2,3,4 పాదములు పూర్వాషాఢ 1,2,3,4 పాదములు ఉత్తరషాఢ 1వ పాదము

వారం ప్రారంభంలో ఆరోగ్య విషయంలో, వ్యక్తిగత అంశాలలో తగిన శ్రద్ధ అవసరం, అనవసర ఖర్చులు నియంత్రించుకోగలగాలి. సంతాన సంబంధం అభివృద్ధి కొరకు, భాగస్వామ్య వ్యవహారాలకు ఉద్వేగాలు లేకుండా నిదానంగా వ్యవహరించి పనులు సాధించుకోవాలి. రహస్య శత్రువులు ఇబ్బంది పెట్టడానికి చేసే ప్రయత్నాల్లో, మీ నైపుణ్యాలతో అధిగమిస్తారు. జాగ్రత్తగా మాట్లాడుతూ, గౌరవం తగ్గకుండా, ఖర్చులు చేస్తూ, కుటుంబ సభ్యులతో వివాదములు రాకుండా ముందుకు వెళ్లాలి. ప్రయాణాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి. ఒకదానికి అనుకున్న ఖర్చు మరొక దానికి అవ్వడం వల్ల కొంత చికాకులు ఉంటాయి. సామర్థ్యం పెరుగుతుంది. శ్రమతో పనులు సాధించుకుంటారు. మీ క్రింద పని చేసేవారు సమయానికి సహకరించ పోవడం వల్ల కొంత చికాకులు ఉన్నప్పటికీ దాని అధిగమించగలరు.



## మకర రాశి

ఉత్తరషాఢ 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు ధనిష్ఠ 1,2 పాదములు

ఈ రాశి వారికి వారం ప్రారంభంలో నూతన పరిచయాలు స్నేహ సంబంధాలు మొదలైన వాటికోసం ఖర్చులు చేస్తారు యువత భాగస్వామితో కలిపి కొత్త ఆలోచనలు చేస్తారు దీర్ఘకాలికి పెట్టుబడుల మీద దృష్టి కేంద్రీకరిస్తారు. పుణ్యాలు పెంచుకుంటూ శత్రువుల మీద విజయం సాధిస్తారు. కొంత నిద్రలేమి చికాకును కలిగిస్తుంది. నాయకత్వ లక్షణాలు పెరుగు తాయి పౌరుషంగా తీసుకుంటారు లాభదాయకమైన నిర్ణయాలతో ముందుకు సాగుతారు. విదేశాలలో ఉన్న సంతానము అభివృద్ధి కరంగా ఉంటుంది ఇష్టపడిన వ్యక్తులతో వాతావరణం సామాన్యంగా ఉంటుంది. జీవిత భాగస్వామికి ఆర్థికపరంగా అనుకూలంగా ఉంటుంది, అత్తవారి కుటుంబ సభ్యులతో చర్చలు చేస్తారు. వారం చివరిలో తోబుట్టువులతో అభిప్రాయ బేధాలు



## కుంభ రాశి

ధనిష్ఠ 3,4 పాదములు శతభిషం 1,2,3,4 పాదములు, పూర్వాభాద్ర 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో ఆగిన పనులు, ఆధ్యాత్మిక విషయాలు సంబంధించిన అంశాలు ముందుకు సాగుతాయి. స్థిరాస్తుల కొరకు చర్చలు. గృహ వాహనాలు అనుకూలంగా ఉంటాయి. మాట విలువ బాగుంటుంది. మిత్రులు సన్నిహితులు సహకరిస్తారు మనసు ఉల్లాసంగా ఉంటుంది. వారం మధ్యలో ఒత్తిడితో భారం అధికంగా ఉంటుంది. ముఖ్యమైన పనులు వాయిదా పడినవి కుండ చేస్తూ ముందుకు వెళ్లడానికి ప్రయత్నం చేయాలి, నూతన వృత్తులు కొరకు ప్రయత్నం చేసే వారికి దూర ప్రదేశాల్లో అవకాశాలు, ఆరోగ్య విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవాలి. రోగ నిరోధక శక్తిని పెంచుకోవాలి. రుణములు చెల్లిస్తారు. నైపుణ్యాలు పెంచుకుంటారు. శత్రువుల మీద విజయం సాధిస్తారు. అసంతృప్తిని జయించే విధంగా ఆలోచనలు చేయాలి.



## మీనరాశి

పూర్వాభాద్ర 4 వ పాదము ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు రేవతి 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో వృత్తిపరమైన అంశాలలో బాధ్యతలు శ్రమ అధికంగా ఉంటాయి మీ ఆలోచనలు నైపుణ్యాలు గౌరవాన్ని పెంచే విధంగా ఉంటాయి. వ్యక్తుల సహకారం కొంత ఉండడం వల్ల ప్రశాంతత కూడా తక్కువగా ఉంటుంది. కమ్యూనికేషన్ విషయములలో జాగ్రత్తలు అవసరం. వారం మధ్యలో మీ ఆలోచనలు ఫలిస్తాయి, సంతానం అభివృద్ధికరంగా ముందుకు సాగుతుంది, ఆత్మీయులైన వ్యక్తులతో అభిప్రాయ బేధాలు లేకుండా ముందుకు పెడతారు. ఆర్థిక సంబంధమైన, భూ సంబంధ విషయాలు అనుకూలం. తండ్రి సహకారం బాగుంటుంది. వారం చివరిలో సంతాన సంబంధ అంశాలలో అభివృద్ధి విషయాలలో పెట్టుబడులు. ఉపాసన బలం పెంచుకుంటారు ఆధ్యాత్మిక ఆలోచనలు చేస్తారు.


శ్రీలీల